

# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 25 | డిసెంబర్ | 2025 | పేజీలు : 21





## హ్యాపీ క్రిస్మస్

### ముస్తాబైన చర్చీలు

### అర్ధరాత్రి నుంచి మొదలైన ఆరాధనలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 24, మేజర్ న్యూస్, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రిస్ మస్ సందడి మొదలైంది. క్రిస్ మస్ పండుగను క్రైస్తవులు గురువారం మిగతా 2లో..

# మేడారం గద్దెల పునఃప్రతిష్ఠాపన



### అత్యంత భక్తి శ్రద్ధలతో గోవిందరాజు, పగిడిద్దరాజుల గద్దెలపై స్తంభాల పునః ప్రతిష్ఠాపన

### మొదటి మొక్కులు సమర్పించిన మంత్రి సీతక్క.

తాడ్వాయి డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో ఆదివాసి సంస్కృతి ఆచార సంప్రదాయాలతో బుధవారం తెల్ల వారుజామున అత్యంత భక్తిశ్రద్ధలతో గోవిందరాజు, పగిడిద్దరాజు ,సమ్మక్క, సారలమ్మ ,పూజారులు పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలపై స్తంభాలు పునః ప్రతిష్ఠాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఏటూరు నాగారం మండలం కొండాయి నుంచి దబ్బగట్ల వంశస్థులు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పెనక వంశీయులు ఆయా వంశస్తుల ఆచార సంప్రదాయాలతో సమ్మక్క సారలమ్మ మిగతా 2లో..



## పూర్వీకుల పకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నాం

### సమ్మక్క తల్లి గోత్రం బండారి

### ఆదివాసీలకు సర్వస్వం పసుపే

### ఆదివాసీ గిరిజనుల సాంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా నూతన గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క 2లో

## మహా జాతరకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు

### రహదారుల పరిశీలన

### మేడారం వనదేవతలను దర్శించుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్



## గ్రామపంచాయతీలలో అవినీతి రహిత పాలన అందించాలి

### నూతన సర్పంచులకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



కాటారం, డిసెంబర్ 24 , మేజర్ సూర్య న్యూస్: గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎన్నికైన సర్పంచులు పంచాయతీలలో అవినీతి రహిత పాలన అందించాలని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం కాటారం మండలం బయ్యారం గ్రామంలోని ఏవీఎస్ కన్వెన్షన్ హాల్లో కాటారం, మహాదేవపూర్, పలిమల, మహా ముత్తారం, మలహార్ మండలాల మిగతా 8లో..

# హ్యాపీ క్రిస్మస్

## ముస్తాబైన చర్చీలు



మొదటి పేజీ తరువాయి..

జరుపుకోనుండగా ఉమ్మడి జిల్లాలోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అంతేకాకుండా చర్చిల్లో క్రిస్ మస్ ట్రీలు, శాంటాక్లాజ్లను ఏర్పాటు చేయగా బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు మొదలవడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు యేసుక్రీస్తు జనన వృత్తాంతం, ఆయన బోధనలను వివరించారు. ఇక గురువారం తెల్లవారు జాము నుంచి చర్చిల్లో మొదలయ్యే ప్రార్థనలు మధ్యాహ్నం వరకు కొనసాగనున్నాయి.

## మహా జాతరకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు



తాడ్వాయి డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : మేడారం మహా జాతరలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేపడతామని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం మేడారం ఆదివాసి ఆరాధ్య దేవాలయం సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజుల దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు పసుపు కుంకుమ బంగారం బెల్లం సమర్పించి ప్రత్యేక మొక్కలు చెల్లించి ఆశీర్వాదం పొందారు. పూజారులు ఆలయ మర్యాదల ప్రకారం కమిషనర్ కు అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వచ్చే నెలలో జరగనున్న మేడారం మహా జాతరకు చేపడుతున్న అభివృద్ధి పనులను స్థానిక ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ను అడిగి తెలుసుకున్నారు. అమ్మవార్ల గద్దెల ఆవరణలో మాస్టర్ ప్లాన్ తో రాతి శిల్పాల నిర్మాణం పనులను పరిశీలించి వాటి విశిష్టతను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం జాతర ముందు ఉన్నప్పటికీ భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో హాజరవుతున్నారని ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఓఎస్డి శివం ఉపాధ్యాయ, డిఎస్పి రవీందర్, పస్రా సిఐ దయాకర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, వరంగల్ ములుగు పోలీస్ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భిన్న మతాలు,భిన్న మార్గాలైనా గమ్యం ఒక్కటే

### ఐక్య క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ఏటూరునాగారం,డిసెంబర్ 24,మేజర్ న్యూస్ సూర్య: భిన్న మతాలు,భిన్న మార్గాలైన గమ్యం ఒక్కటేనని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ములుగు నియోజకవర్గంలో అక్కడక్కడ గ్రామాలలో చర్చిలు,వివిధ రకాల అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.భిన్న మతాలు, భిన్న మార్గాలైనా గమ్యం ఒకటేనన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా,తహసీల్దార్,అధికారులు, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం గద్దెల పునః ప్రతిష్టాపన

మొదటి పేజీ తరువాయి..

పూజలతో కలిసి ఉమ్మడిగా పూజలు నిర్వహించి ఆయా గద్దెల పై పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయా గ్రామాల నుంచి ఆడబిడ్డలు మామిడి తోరణాలతో అలంకరించి డోలు వాయిద్యాల నడుమ మంగళహారతులుతో స్వాగతం పలికి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆయా గద్దెలపై రహస్య పూజలను నిర్వహించారు.అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి



ధనసరి అనసూయ సీతక్క, ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా కలెక్టర్ దివాకర,ఎస్పీ సుదీర్ రామ్ నాథ్ కేకాన్, మేడారం జాతర కార్యనిర్వాహణాధికారి వీరస్వామి,పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు,పూజలు చేశారు. ఆయా దేవతల పూజారులు కుటుంబ సభ్యులు మొదటి మొక్కలను సమర్పించి ఆశీర్వాదం





పొందారు.మాస్టర్ ప్లాన్ లో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఒకే వరుస క్రమంలో దేవతల గద్దెలు ఉండాలని ప్రభుత్వం పూజారుల ఆలోచన విధానాన్ని అనుసరించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా మొదటి ఘట్టం పూర్తయింది.దీంతో భక్తులు సునాయాసంగా సమ్మక్క సారలమ్మ గోవిందరాజులు పగిడిద్ద రాజుల గద్దెలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని ఆశీర్వాదం పొందే విధంగా అభివృద్ధి పరిచారు. మొదటి మొక్కులను సీతక్క సమర్పించి ఆశీర్వాదం పొందారు.



# పూర్వీకుల పకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నాం

తాడ్వాయి డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : మేడారంలోనీ పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల తరలింపు పూజారుల అనుమతితోనే ప్రతిష్ఠాపన చేస్తున్నామని, పూర్వీకులు ఇచ్చిన ఆదేశాలతో పాటు పకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఎస్.ఎస్.తాడ్వాయి మండలంలోని మేడారం లో సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులు చేపట్టగా భక్తులకు దర్శన సౌకర్యార్థం ఒకే వరుసలో నూతనంగా ఆదివాసీ సాంప్రాయాల ప్రకారం పూజారుల సంస్కృతి పద్ధతిలో గద్దెల ప్రాంతంలో చేస్తున్న పునరుద్ధరణ పనులలో భాగంగా నూతన గద్దెల మీద బుదవారం ఉదయం ఆదివాసీ డోలు చప్పుళ్ళతో, సంప్రదాయ నృత్యాలతో అంగరంగ వైభవంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పెద్దల అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువు తరంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేడు మొదటి ఘట్టం ప్రారంభమైందని, అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. పూర్వకాలంలో





గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో గిరిజనులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి.సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం సర్పంచ్ పిరిల భారతీ వెంకన్న,ఆదివాసి పూజారులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మా ...ప్రజల దీవెనలే మీకు శ్రీరామరక్ష

## ప్రజల దీవెనలతో మీరు కలకాలం చల్లంగా ఉండాలి తల్లీ



కేసముద్రం, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): అమ్మా... ప్రజల దీవెనలే మీకు శ్రీరామరక్ష... ప్రజల దీవెనలతో మీరు నిండు నూరేళ్లు చల్లంగా జీవించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, జిల్లా కాంగ్రెస్ నాయకులు,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ కు ఇటీవల తీవ్రంగా జ్వరం రావడంతో రక్త కణాల సంఖ్య తగ్గి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రజల ఆశీర్వాదం తో కోలుకొని ఇంటికి తిరిగి వచ్చిన తరుణంలో బుధవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ తో కలిసి హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ ను పరామర్శించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా మురళి నాయక్ సంపూర్ణ ఆరోగ్యంతో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కు వెన్నంటి ఉంటూ మరింత ముందుకు సాగాలనిఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.






## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రేమ, శాంతి, కరుణ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు హృదయ పూర్వకంగా క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.క్రిస్మస్ పండుగ ద్వారా ప్రపంచానికి శాంతి సందేశం అందిందని, మానవత్వం, సహనం, పరస్పర గౌరవం వంటి విలువలను అందరికీ గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన పేర్కొన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని రెండు ప్రధాన చర్చిలకు ఒక్కొక్కటికి ఒక లక్ష చొప్పున మొత్తం రూ.2 లక్షల నిధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిధులు క్రిస్మస్ వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేందుకు దోహదపడతాయని తెలిపారు.అదేవిధంగా నియోజకవర్గంలోని 50 చర్చిలకు సుందరీకరణ, అలంకరణ పనుల నిమిత్తం ఒక్కొక్క చర్చికి రూ.30 వేల చొప్పున నిధులు కేటాయించినట్లు చెప్పారు. చర్యలతో చర్చిల పరిసరాలు పండుగ శోభతో మరింత ఆహ్లాదకరంగా మారనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ, అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుందని నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మతాల మధ్య ఐక్యత, సామరస్యమే తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపని, ప్రజలంతా కలిసికట్టుగా పండుగలను జరుపుకోవడమే నిజమైన అభివృద్ధికి సంకేతమని అన్నారు. క్రిస్మస్ సందర్భంగా వరంగల్ పశ్చిమ ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, ఆరోగ్యం, సమృద్ధి నిండాలని కోరుకుంటూ, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరుకుంటూ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.



## గీసుగొండ జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గీసుగొండ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర నూతన సంవత్సరంలో జనవరి 1వ తేదీ నుండి 6 తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆయన నివాసంలో జాతర పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి,వైస్ చైర్మన్ చాడ సంజీవ రెడ్డి,గీసుగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దౌడు ప్రవీణ్ కుమార్,చాడ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలి

**హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో**

**జాతీయ వినియోగదారుల దినోత్సవంలో**

**పాల్గొన్న అధికారులు, వినియోగదారుల ఫోరమ్ ప్రతినిధులు**

హనుమకొండ , డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పౌర సరఫరాలు, తూనికలు కొలతలు శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆయా శాఖల అధికారులు తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్ మాట్లాడుతూ సమాజంలో వినియోగదారులు తమ హక్కులను గురించి తెలుసుకుని మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినియోగదారులు ఎక్కువగా మోసపూరిత తూకాలతో నష్టపోవడం జరుగుతుందని అందుకు గాను తూనికలు కొలతల శాఖ తనిఖీలు నిర్వహించాలన్నారు. తప్పనిసరిగా ప్రతి సంవత్సరం తూకాల రాళ్లకు స్టాంపింగ్ వేయడం జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారుడు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు అందుకు సంబంధించిన బిల్లులు పొందే విధంగా వినియోగదారుల్లో అవగాహన కల్పించాలన్నారు.




వినియోగదారులకు హక్కులపై అవగాహన కల్పించడం ద్వారా మోసాలకు గురి అయినప్పుడు సంబంధిత రసీదులను సమర్పించడం ద్వారా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు వినియోగదారులకు జరుగుతున్న మోసాలపై ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు వినియోగదారుల ఫోరమ్ అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లా వినియోగదారుల ఫోరం సూచనలను పరిగణనలోకి తీసుకొని వ్యవస్థను బలోపేతం చేయడానికి గాను జిల్లా వినియోగదారుల ఫోరం పునరుద్ధించుటకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా సాంకేతిక, వినూత్న పద్ధతులను ఏకీకృతం చేసి వినియోగదారుల కేసులు పరిష్కారాన్ని వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, తూనికలు కొలతల శాఖ అధికారి వెంకటేష్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం అధ్యక్షులు రతన్ సింగ్ ఠాగూర్, కార్యదర్శి సూరజ్ తో పాటు ఓరుగల్లు వినియోగదారుల ఫోరం సభ్యులు దండు యుగేందర్, బండ వివేకానంద, శోభ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం

### కన్నెపల్లిలో సారలమ్మ ను దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క



తాడ్వాయి డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలంలోని కన్నెపల్లి గ్రామంలో వృద్ధులకు, గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన కన్నెపల్లి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు, స్వెటర్లు పంపినీ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి,సార్లమ్మ పూజారి సారయ్య తహసిల్దార్, సురేష్ బాబు,గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క

ములుగు ప్రతినిధి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య : ప్రపంచ వ్యాప్తంగా శాంతి, ప్రేమ, సోదరభావాన్ని చాటిన ఏసు ప్రభువు ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆకాంక్షించారు. ములుగు జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్లో నిర్వహించిన క్రిస్మస్ సెలబ్రేషన్స్-2025 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,







రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని మతాల పండుగలను సమాన గౌరవంతో నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ఆచరిస్తూనే ఇతర మతాలను గౌరవించాలని సూచించారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రేమ, సేవాభావం, మానవత్వానికి ఆదర్శ మని పేర్కొంటూ, జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండు గను పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతా వరణంలో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ములు గు జిల్లా క్రైస్తవులకు, జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని, చర్చిల మరమ్మత్తులు, నిర్మాణాలు, ప్రహరీ గోడల నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి కార్యాలయ ప్రాంగణంలో రూ.1.50 కోట్ల వ్యయంతో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): వినియోగ దారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించు కుని జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన సమర్ధవంతంగా కేసుల పరిష్కారం అనే అంశంపై చర్చించారు. వినియోగదా రుల చట్టాలపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని పౌరసరఫరాల శాఖ, తూనికలు,కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే న్యాయం జరిగేందుకు జాతీయ వినియోగదారుల సంస్థ పనిచేస్తుందని, 'డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్ధవంతంగా కేసుల పరిష్కారం. అవుతుందని, డిజిటల్ న్యాయ వ్యవస్థలు సాంకేతికత మరియు వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంచి, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేస్తూ న్యాయ రంగాన్ని రూపాంతరం చెందిస్తున్నాయన్నారు.





### డిజిటల్ న్యాయంలో సాంకేతికత పాత్ర

డిజిటల్ న్యాయం న్యాయ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) మరియు ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ (ఓసీఆర్) వంటి వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుంటుంది. ఈ సాంకేతికతలు కేసు నిర్వహణ, చట్టపరమైన పరిశోధన మరియు డాక్యుమెంటేషన్ను ఆటోమేట్ చేయడంలో సహాయపడతాయి, కేసు పరిష్కారానికి అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఉదాహరణకు, ఏఐ సంభావ్య జాప్యాలను అంచనా వేయగలదు మరియు సంబంధిత తీర్పులను సంగ్రహించడం ద్వారా సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో న్యాయమూర్తులకు సహాయపడుతుందని అన్నారు.

### డిజిటల్ న్యాయ వ్యవస్థల ప్రయోజనాలు:

. పెరిగిన సామర్థ్యం డిజిటల్ సాధనాలు సాధారణ పనులను ఆటోమేట్ చేయడం ద్వారా కేసుల వేగవంతమైన ప్రాసెసింగ్ను సులభతరం చేస్తాయి, ఇది న్యాయ నిపుణులు మరింత సంక్లిష్టమైన సమస్యలపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. ఇది కేసులు పెండింగ్లను తగ్గించడానికి మరియు వేగవంతమైన పరిష్కారాలకు దారితీస్తుందని అన్నారు.. యాక్సెసిబిలిటీ :వర్చువల్ కోర్టులు మరియు ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తెస్తాయి. వ్యక్తులు ఎక్కడి నుండైనా కేసులు దాఖలు చేయవచ్చు, విచారణలకు హాజరు కావచ్చు మరియు చట్టపరమైన సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు, తద్వారా భౌగోళిక అడ్డంకులను తొలగించవచ్చని అన్నారు. పారదర్శకత : డిజిటల్ న్యాయం కోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం మరియు కేసు రికార్డులను డిజిటలైజేషన్ చేయడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ బహిరంగత న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు.. ఖర్చు-సమర్థత :భౌతిక మౌలిక సదుపాయాలు మరియు వ్యక్తిగత విచారణల అవసరాన్ని తగ్గించడం ద్వారా, డిజిటల్ న్యాయ వ్యవస్థలు కోర్టులు మరియు న్యాయవాదులకు ఒకే విధంగా కార్యాచరణ ఖర్చులను తగ్గించగలవని అన్నారు. కేసులను సమర్ధవంతంగా,త్వరగా పరిష్కరించడానికి న్యాయ వ్యవస్థలో డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణ చాలా అవసరం. అధికార పరిధులు ఈ ఆవిష్కరణలను కొనసాగిస్తున్నందున, మరింత ప్రాప్యత, పారదర్శకత మరియు ప్రభావవంతమైన న్యాయ వ్యవస్థకు అవకాశం మరింతగా అందుబాటులోకి వస్తుందని డిజిటల్ న్యాయం యొక్క కొనసాగుతున్న పరిణామం చట్టం మరియు పాలన యొక్క భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు ఇంజమూరి సుధాకర్, కల్లూరి ప్రభాకర్ రావు, తదితరులు వినియోగదారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రమేష్, ఎల్డిఎం యాదగిరి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేంద్ర, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సభ్యులు ఎస్కే జానీ, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటాపురంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు**

**ప్రజలకు మరింత చేరువైన ఆధార్ సేవలు**

**ఆధార్ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి కీలక పాత్ర**



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ప్రజలకు ఎంతో అవసరమైన నూతన ఆధార్ సేవా కేంద్రం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆధార్ ప్రతి పౌరుడికి కీలకం ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ సేవలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి. ఇకపై వెంకటాపురం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే ఆధార్ నమోదు, అప్డేట్ సేవలు పొందవచ్చు అని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఇబ్బందులకు పరిష్కారం ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్మాట్లాడుతూ, ఇప్పటివరకు ఒక్క ఆధార్ కేంద్రంపైనే మండల ప్రజలు ఆధారపడాల్సి వచ్చేదని, దీంతో బయోమెట్రిక్, అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్లకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేదని చెప్పారు.ప్రజల సమస్యలను గుర్తించి నూతన ఆధార్ సేవా కేంద్రం మంజూరు చేయడంలో కృషి చేసిన ములుగు జిల్లా కలెక్టర్ గారికి, ఈఎస్డీ (మీసేవ) కమిషనర్ గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యు





ఐ డి ఏ మార్గదర్శకాలు తప్పనిసరి ఆధార్ సేవా కేంద్రంలో యుఐడిఏ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, రేట్ చార్ట్ ప్రకారం మాత్రమే రుసుములు వసూలు చేయాలని దేవేందర్ స్పష్టం చేశారు. అధిక రుసుములు వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.శాశ్వత ఆధార్ నిర్వాహకుల సేవలు ప్రశంసనీయం ఈ నూతన ఆధార్ సేవా కేంద్రంలో శాశ్వత ఆధార్ నిర్వహకులు చిట్యాల రోజా, చక్రి ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఆధార్ నమోదు, సవరణ ప్రక్రియలు ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తామని వారు హామీ ఇచ్చారు. వారి సేవా నిబద్ధతతో మండల ప్రజలకు ఆధార్ సంబంధిత సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.ప్రజల్లో హర్షం  నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభంతో వెంకటాపురం మండల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగవంతంగా అందనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ విజయ్, వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

ఏటూరునాగారం,డిసెంబర్ 24,మేజర్ న్యూస్ సూర్య:కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో లబ్ధిదారులైన 28 మందికి కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,అధికారులు, జిల్లా, బ్లాక్, మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వీకెండ్ డెస్టినేషన్ గా ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్ జిల్లా

**పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య):వీకెండ్ డెస్టినేషన్ గా ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్ జిల్లాలు ఉన్నాయాని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్  అన్నారు. వీకెండ్ డెస్టినేషన్ పోస్టర్ ను  ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటకశాఖ అధికారి ఎం.శివాజీ తో కలిసి  జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆవిష్కరణ చేశారు.రాజధాని హైదరాబాద్ నుంచి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్ ను సందర్శించాల్సిందే. కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం,  ఘనపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు, భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగరం, తాడ్వాయి అభయారణ్యాలు, మహబూబాబాద్ జిల్లా పరిధి లోని బయ్యారం పెద్ద చెరువు, భీముని పాదం, కురవి, తలపూసపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, ఇనుగుర్తి, దేవాలయం, ఏడు బావులు, అద్భుతమైన చెరువులు,  అడ్వెంచర్ ,స్పిరిచువల్, పురాతనమైన దేవాలయాలు, హెరిటేజ్ వాటర్ బాడీస్, తదితర పర్యటక ప్రదేశాలు గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను 'వీకెండ్ డెస్టినేషన్లు'గా మార్చేందుకు పర్యాటక అభివృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్ తో పాటు జిల్లాల నుం పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యమన్నారు.

## వీకెండ్ ట్రిప్ ప్లాన్స్....

వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది. ఈ 'హైపర్ లోకల్ టూరిస్టు'లను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50–200 కి.మీ. దూరంలో 100 వారాంతపు పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని, ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు.. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు.

## 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీలకు ఆహ్వానం

రాష్ట్రంలోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా  '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకెన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జన వరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తదితర వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు ఇస్తామన్నారు. పది మందికి కన్సొలేషన్ బహుమతులు అందజేస్తామన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రదానం చేస్తారు.ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సంబంధాల అధికారి పి.రాజేంద్ర ప్రసాద్, టూరిజం ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్ కే లోకేశ్వర్, లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.

# అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



### ఆలయం లో ప్రత్యేక పూజలు

### ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

### కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి హామీ







మహాదేవపూర్ డిసెంబర్ 24,మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని నాగేంద్ర గిరి అయ్యప్ప స్వామి ఆలయంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఆలయ కమిటీ చైర్మన్ పనకంటి రమేష్ తో పాటు అర్చకులు ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అయ్యప్ప స్వామివారికి అభిషేకం, ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృప వల్ల రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతాంగానికి మంచి దిగుబడులు, రాష్ట్రం వ్యవసాయపరంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం శాంతి భద్రతలు యువత భవిష్యత్తు కోసం స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు వివరించారు. తెలంగాణ అభివృద్ధి పథంలో మరింత వేగం పెరగాలని పరిశ్రమలు ఐటీ రంగాల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ శ్రీజ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్, తడకల జగదీష్, హరీష్, నయుం, అస్రార్, గుడాల శ్రీనివాస్, తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, సంబంధిత శాఖల అధికారుల తో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలపై, ప్రమాదాల నివారణకు సైన్ బోర్డులు ఏర్పాటు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాల అమలు, ఎన్ హెచ్ హైవేపై అందుబాటులో ఉన్న పెట్రోలింగ్ వెహికల్స్, ఇప్పటివరకు ఎన్ని ఓవర్ లోడ్ వాహనాలపై కేసులు నమోదు, ప్రైవేట్ పాఠశాలల బస్సులను తనిఖీ తదితర రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న వరంగల్ - ఖమ్మం హైవే, ఇతర ప్రాం తాలు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. గత సమావేశంలో గుర్తించిన 17 బ్లాక్ స్పారట్స్ పై తీసుకొన్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ ను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.హైవే రోడ్ల పైన స్పీడ్ బ్రేకర్స్ అలాగే,మూల మలుపుల వద్ద హెచ్చరిక బోరడ్స్ ఏర్పాటు చేయించాలని అన్నారు. టూ విల్లర్ పై వెళ్ళుటకు రోడ్లకు ఇరు వైపుల మారక్స్ ను తరచూ పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫోర్త్ లైన్స్ రోడ్స్ ఉన్నచోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా క్యాష్ బెరియర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగాన్ని నియంత్రించుటకు డబుల్స్ స్టిక్స్ ను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. 18.సంవత్సరాల లోపు పిల్లల డ్రైవింగ్ చేయకుండా చూడాలని, హైవేలలో చీకటి వల్ల ప్రమాదాలు కలిగే అవకాశం ఉన్నందున సరైన లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మేడారం జాతర సమీపిస్తున్న దృష్ట్యా రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలని, జిల్లా పరిధిలోనూ మరమ్మత్తు పనులు చేయించాలని అధికా రులను ఆదేశించారు. రోడ్లపై పశువులు సంచరించకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి , ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి శోభన్ బాబు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఇజ్జగిరి, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





నల్లబెల్లి, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలంలోని మద్ది మేడారంలో జనవరి 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్రంగా సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతరను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి, లైటింగ్ ఏర్పాటు, ఆలయ పరిసరాల కలరింగ్ పనులు, అత్యవసర సేవల కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు, భక్తులకు అవసరమైన త్రాగునీటి వసతులు, వాహన రద్దీని నియంత్రించేందుకు పార్కింగ్ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో విస్తృతంగా చర్చించారు. అలాగే మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజుతో మాట్లాడి జాతర నిర్వహణకు కావలసిన అవసరాలను తెలుసుకున్నారు.గత జాతర నిర్వహణ చేసిన ఏర్పాటును పరిశీలించి, ఈ జాతరకు చేసే ఏర్పాట్ల నివేదికలు సమర్పించాలని నల్లబెల్లి తహసిల్దార్ ను ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన జాతర నిర్వహణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకలి లలిత, నల్లబెల్లి ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభం నివాస్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి డిజిటల్ జస్టిస్



వరంగల్, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): వినియోగదారులకు సులభతరమైన సత్వరమైన న్యాయ పరిష్కారాన్ని అందించే దిశగా ప్రభుత్వాలు పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టాయని, దీనిలో భాగంగానే డిజిటల్ జస్టిస్ ద్వారా కేసుల పరిష్కారం చేపడుతున్నారని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జాతీయ వినియోధాల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కృష్ణయ్య అధ్యక్షతన వినియోగదారుల సదస్సును నిర్వహించారు. డిజిటల్ న్యాయవ్యవస్థ ద్వారా వినియోగదారుల సమస్యల పరిష్కారం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ వినియోగదారుల కోర్టులలో దాఖలు చేస్తున్నప్పటికీ చాలాకాలంగా పెండింగ్ లో వివిధ కారణాలతో ఉంటున్నాయన్నారు. అనవసర జాప్యం తగ్గించి సులభతరమైన విధానంలో త్వరితగతిన వినియోగదారుల సమస్యలు, కేసులు పరిష్కరించేందుకు డిజిటల్ న్యాయవ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు .ఇందులో ఉత్పత్తులు, సేవలలో లోపాలను ఎదుర్కొన్న వారు మోసపోయిన, నష్టపోయిన వినియోగదారులు తమ ఇంటి నుంచే ఆన్లైన్లో డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా కేసు నమోదు చేయవచ్చన్నారు నోటీసులు జారీ, విచారణ ప్రక్రియ, తీర్పుల వెల్లడి అంతా కూడా ఆన్లైన్లో జరుగుతుందన్నారు దీని ద్వారా కేసుల పురోగతి పెరుగుతుందన్నారు. వినియోగదారుల చైతన్యం నగరాలు, పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింత

## గ్రామీణ స్థాయి నుంచి చైతన్యం అవసరం
## జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి
## కలెక్టరేట్ లో ఘనంగా వినియోగదారుల దినోత్సవం



పెరగాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు కళాశాలలు పాఠశాలల్లో వినియోగదారుల క్లబ్బులను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. డీఎస్ఓ కృష్ణయ్య మాట్లాడుతూ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు అందించినటువంటి సమాచారాన్ని ఆధారంగా చేసుకుని జిల్లాలో వినియోగదారుల సత్వర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పెట్రోల్ బంకులు రేషన్ దుకాణాలు , గోదాముపాయింట్లు లలో బియ్యం తూకాలలో లోపాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి తీసుకువచ్చారని, వీటిని సరిచేస్తామన్నారు. క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాసియా, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, సీసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం సహకరిస్తున్న తీరును కొనియాడారు. మహిళా సంఘాలకు ప్రత్యేకంగా వినియోగదారుల హక్కులు చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారుల



క్లబ్బుల ఏర్పాటుకు అధికార యంత్రాంగం సహకరించాలన్నారు. వినియోగదారుల హక్కులు బాధ్యతలను గుర్తిరిగి ప్రతి ఒక్కరు ముందుకు సాగడం ద్వారా మార్కెట్లో జరుగుతున్న నష్టాలను నివారించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై సంధ్యారాణి, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, ఉద్యానవన శాఖ పరిశ్రమల శాఖ అధికారులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ తోట పూర్ణ చందర్రావు సారంగం వసంత వెంకటస్వామి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అడిషనల్ కలెక్టర్ మెడల్స్ ప్రశంసా ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.



# విశ్వ బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తా

## సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): విశ్వ బ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు.మహబూబాబాద్ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ట్రస్ట్ 2026 సంవత్సరపు క్యాలెండర్, పుస్తకాన్ని హైదరాబాదులోని తన నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులందరూ ఒక్కటిగా ఉండి తమ ఐక్యతను చాటుకోవాలని ప్రభుత్వం వారి కోరికలను పరిష్కరించడానికి తప్పకుండా ప్రయత్నిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి సొల్లేటి కృష్ణమాచారి గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, వీరబ్రహ్మేంద్రస్వామి ట్రస్ట్ చైర్మన్ శ్రీ పమ్మి సనాతన చారి, సీనియర్ న్యాయవాది కొండపల్లి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకు అండగా జిల్లా యంత్రాంగం

## వేగవంతం గా కొనుగోళ్లు... నిరంతర పర్యవేక్షణ, తనిఖీ లు
## గత ఖరీఫ్ రికార్డ్ బ్రేక్ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ అంటే ఒక సవాల్, సమస్యలతో కూడుకున్న ప్రక్రియకానీ జనగామ జిల్లా లో ఈ ప్రక్రియ చాలా సాఫీగా, సజావుగా, వేగవంతం గా సాగుతుంది. అధికారుల నిరంతర పర్యవేక్షణ, ఆధునిక సౌకర్యాల వినియోగం, వెను వెంటనే సమస్య ల పరిష్కారం,తేమ శాతం పరిశీలన, ఏరోజు వచ్చిన దాన్యాన్ని అదే రోజు తూకం వేయించడం, ట్యాబ్ ఎంట్రీ చేపించి, డబ్బులు వెంటనే జమ చేయడం వంటివి చేయడమే ఇందుకు ఉదాహరణ. ఏ సీజన్ కు ఆ సీజన్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పక్కా కార్యాచరణ వల్ల జిల్లా లో గత ఖరీఫ్ రికార్డ్ కంటే ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సీజన్ లో ఇప్పటివరకు 37,101 మంది రైతుల నుంచి 14,73,608 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 329.74 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్≡ తెలిపారు. ఇది గత ఖరిఫ్ 2024-25 సీజన్ కంటే ఎక్కువ అని అన్నారు. గత ఖరిఫ్ 2024-25 సీజన్ లో మొత్తం 9,10,431 క్వింటాళ్ళ వరి ధాన్యం కొనుగోలు చేసి మొత్తం 211.21 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ ఖరీఫ్ 2025-26 సీజన్ లో సన్న ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ రూపేనా ఇప్పటికే 12.01 కోట్లు వారి అకౌంట్లలో జమ అయిందన్నారు. జిల్లాలో



ప్రోక్యుర్మేంట్ మొదలైనప్పటినుంచి నేటివరకు కొనుగోలు కేంద్రాలలో కొన్న ప్యాడి వెనువెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు పంపించి, సంబందిత కొనుగోలు వివరాలు ఏరోజుకారోజు ఆన్లైన్ లో నమోదు చేయడం ద్వారా ఏ జిల్లాలో లేనివిధంగా రైతులకు వేగంగా డబ్బు చెల్లించడంతో రాష్ట్ర స్థాయిలో జనగామ జిల్లా ప్రధమ స్థానంలో ఉందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిరంతరం గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేస్తూ ప్రతీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా, సాఫీగా సాగేలా అధికారులు కృషి చేస్తున్నారు.





# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



## మంత్రి దనసరి అనసూయ సీతక్క

కన్నాయిగూడెం, డిసెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క గపాల్గొని కన్నాయిగూడెం మండలానికి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.కుర్సం మమత (ఐలాపూర్),పైడకుల వినీల (ముప్పనపల్లి),వాసంపల్లి శివాలీల (గుర్రేవుల),కావేరి సిందూజ (బుట్టాయిగూడెం),ఏరూప సుప్రియ (చిట్యాల),తడకల స్ఫూర్తి (గుర్రేవుల) ,సునార్కని శృతి (బుట్టాయిగూడెం),వాసం సుమలత (చిట్యాల), ఇర్ప అంకత (కంతనపల్లి), సునార్కని నాగరాణి (బుట్టాయిగూడెం )గల





లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రివర్యులు సీతక్క పంపిణీ చేశారు.అనంతరం ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన గూర్రేవుల గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ అంబాల సౌజన్య మరియు ఉప సర్పంచ్ మంగళరాపు సత్యంకు మంత్రి సీతక్క శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ములుగు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్,ఐటిడిఏ పీఓ అమిత్ మిశ్రా ,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గ, కన్నాయిగూడెం తహసీల్దార్ సర్వర్, కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, మండల ఇంచార్జి (సర్పంచ్ )జాడి రాంబాబు,కన్నాయిగూడెం మండల నాయకులు, యూత్ నాయకులు,మహిళలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్: జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సౌహార్దంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

## హ్యాపీ క్రిస్మస్

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య: శాంతి, ప్రేమ, కరుణల సందేశాన్ని అందించిన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శప్రాయమని, ప్రజలు ప్రేమ, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలను పరస్పర సౌహార్దంతో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, భగవంతుని దీవెనలు అందరికీ ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# గ్రామపంచాయతీలలో అవినీతి రహిత పాలన అందించాలి

### నూతన సర్పంచులకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పిలుపు



మొదటి పేజీ తరువాయి..

నూతన సర్పంచ్ పాలకవర్గ సభ్యులకు అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఐదు మండలాలలోని స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను శాలువాతో ఘనంగా మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. కాంగ్రెసులో పనిచేసే నాయకులు, కార్యకర్తలకే తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నటించే వారెవరో పని చేసే వారెవరో తనకు తెలుసునా అని అన్నారు. పంచాయతీ



ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని తెలిపినప్పటికీ, కాంగ్రెస్ కి పని చేయకుండా పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ కి పని చేయకుండా తనను కలిసి నమస్తే అంటే నమస్తే అని... అంతే ఉంచుతానని రెబల్ కార్యకర్తలకు శ్రీధర్ బాబు హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ త్యాగం, సేవా నిరతి, అంకితభావం, దీక్ష దక్షతలతో పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికలలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారినీ ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని ఘాటుగా హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు తమ పరిధికి లోబడి



హామీలు ఇచ్చిన మేరకు పరిష్కరించాల్సిన దిశగా ప్రభుత్వంతో సంబంధాలు నెలకొల్పాల్సినటువంటి అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటా రాజబాబు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల, మహాదేవపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, కాటారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అధ్యక్షులు చిటూరి మహేష్ గౌడ్, పిసిసి మహిళా సెల్ ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఓన్న వంశవర్ధన్ రావు, కాటారం,

# విద్యార్థులు పరీక్షల భయం వీడాలి

### మానసిక వైద్య నిపుణులు- డా.జగదీష్ బాబు

వరంగల్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: పరీక్షలంటే విద్యార్థులు భయం వీడి ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభమవుతుందని మానసిక వైద్య నిపుణులు డా.జగదీష్ బాబు అన్నారు.బుధవారం వరంగల్ లోని లాల్ బహదూర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన పరీక్షల్లో భయం లేకుండా విద్యార్థులు సులువుగా ఉత్తీర్ణత సాధించేందుకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సమయాన్ని వృధా చేసుకోకుండా చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలని, ఎలాంటి ఆందోళన చెందకుండా లక్ష్యం ప్రకారం చదివితే విజయం సాధించవచ్చని సూచించారు.సోషల్ మీడియా వాడవద్దని అన్నారు.కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ డివిచ్ రావ్,ఇంటర్ ప్రిన్సిపాల్ డా.కే రాజేందర్ రెడ్డి,ఇంటర్ కో ఆర్డినేటర్ సదానందం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ రఘువెందర్ రెడ్డి,ఉమ్మగోని శ్రీనివాస్,అధ్యాపకులు రాధిక,సుధాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.





## కేంద్ర ప్రభుత్వ ములుగు జిల్లా ప్యానెల్ కౌన్సిల్ గా కన్నోజు సునీల్ కుమార్ నియామకం



ములుగు, సూర్య ప్రతినిధి డిసెంబర్ 24 (మేజర్ న్యూస్): జిల్లా కోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున కేసులను వాదించేందుకు జిల్లా ప్యానెల్ కౌన్సెల్ గా ములుగు జిల్లా కి చెందిన కన్నోజు సునీల్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ముగ్గురు న్యాయవాదులను జిల్లా ప్యానెల్ కౌన్సిల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కన్నోజు సునీల్ కుమార్ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగను న్నారు. 2009 నుండి న్యాయవాదిగా పేరు నమోదు చేసుకొని ఇక్కడ న్యాయవాదిగా పని చేస్తున్నారు. ఆయన నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వెలిబుచ్చారు. ఈ నియామకానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కన్నోజు సునీల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ములుగు జిల్లా బిజెపి నాయకత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఖబడ్దార్ రాజయ్య నోరు అదుపులో పెట్టుకో

### దళితులంత ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటే ఉన్నారు

### స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ కనకం రమేష్

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):దళితులంతా ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంటే ఉన్నారని రాజయ్య వెంట లేరని స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ కనకం రమేష్ అన్నారు.బుధవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో రమేష్ మాట్లాడారు.నియోజకవర్గంలో నాలుగైదు రోజులనుంచి బీఆర్ఎస్ నాయకులు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలకు,ఫ్లెక్సీల ఏర్పాటు, అలజడులకు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కారణమని రమేష్ ఆరోపించారు. దళితుడై ఉండి దళిత బంధులో కమిషన్ తీసుకోవడం వల్ల దళితుల పాపం తాకి పదవి పోయిన రాజయ్య పిచ్చోడై ఊళ్ళు పట్టుకుని తిరుగుతూ వివేకం కోల్పోయి మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. పొద్దున లేచినప్పటినుంచి ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాజీనామా చేయాలని పదే పదే అనడం హాస్యాస్పదమన్నా రు దళితులంతా తనవైపే ఉన్నారని రాజయ్య డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శించారు. దళితులంతా కాంగ్రెస్ పార్టీ అలాగేఎమ్మెల్యే కడియం వైపు ఉన్నారు కాబట్టే ఎంపీ ఎన్నికల్లో కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించి ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించడం జరిగిందన్నారు.రాజయ్య నీవుఎంపీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరుతాననితిరిగినప్పుడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిన్ను ఛీ కొట్టింది నిజం కాదా ఇంకా సుద్దపూస మాటలు మాట్లాడుతు న్నావనిఎద్దేవా చేశారు.నియోజక వర్గంలో దళితుల్ని రెచ్చగొట్టి అలజడి సృష్టించాలనుకుంటున్న రాజయ్య ఖబడ్దార్ రానున్న రోజుల్లో నిన్ను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ జడ్పిటిసిలు భూక్య స్వామి నాయక్, కాసర్ల దర్గయ్య, బాస్కుల ఎల్లయ్య,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, బాస్కుల ఎల్లయ్య,చింత జోసఫ్,చేపూరి గాలి కొమురయ్య, మాదాసి అబ్రహం, తాటికొండ విజయ్ కుమార్,చేపూరి మహేందర్ పాల్గొన్నారు.




## 108 అంబులెన్స్ ను పరిశీలించిన జిల్లా మేనేజర్ రాజు నాయక్



మహా ముత్తారం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని 108. అంబులెన్స్ ను బుధవారం భూపాలపల్లి జిల్లా మేనేజర్ రాజు నాయక్ ఆకస్మికతనికి నిర్వహించారు. అంబులెన్స్ కండిషన్ మరియు అంబులెన్స్ లోని పరికరాల పనితీరును రికార్డులను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు మెరుగైన సేవలను అందించే విధంగా అందుబాటులో ఉండాలని అంబులెన్స్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి జాలిగాపు శ్రీధర్, పైలెటు వేముల స్వామి ఉన్నారు.

# మండల అధికారులను కలిసిన గణపురం సర్పంచ్ రాధిక, శ్రీనివాస్

### గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి

గణపురం రూరల్, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్





కట్కూరి రాధిక శ్రీనివాస్ దంపతులు బుధవారం గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ రెండవ ఎస్ఐ గైక వాడ అమూల్య లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ



అభివృద్ధికి సహకరించాలని అధికారులను కోరారు కలిసికట్టుగా పనిచేసి గణపురం పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేలా సహాయ సహకారాలు అంద జేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# పి.ఆర్.సి వెంటనే ప్రకటించాలి

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
### 10వ తరగతి ఎగ్జామ్ టైమ్ టేబుల్ మార్చాలి
### టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు - చావ రవి

నర్సంపేట డిసెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో పేరుకుపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, పి.ఆర్.సి ని వెంటనే ప్రకటించాలని టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి డిమాండ్ చేశారు. టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నర్సంపేటలోని గ్రీన్ రిసారట్స్ లో టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా విస్తృత కమిటీ సమావేశం టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్.టి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టులో టెట్ పై రివ్యూ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్.టి.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5న టెట్ పై నిర్వహించ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ లో భాగంగా జనవరి 5,6 తేదీలలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అసంబద్ధంగా ఉన్న 10 తరగతి టైం టేబుల్ ను మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.






ఒక్కొక్క పరీక్షకు మధ్య 5 నుండి 6 రోజుల విరామం ఇవ్వడం సరి కాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని, పెండింగ్ బిల్లులు, డి.ఎ లను వెంటనే క్లియర్ చేస్తామని, పి.ఆర్.సి ని తక్షణమే అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ రెండు సంవత్సరాలు గడిచినా సమస్యలు అలాగే కొనసాగడం శోచనీయమన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు, డి.ఎ లు, పి.ఆర్.సి ప్రకటించాలని, సి.పి.ఎస్ ను రద్దు చేయాలని, 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాస్త్రీయ అంశాలను సిలబస్ నుండి తొలగించడం, మూఢ విశ్వాసాలను పెంపొందించే విధంగా, విద్యా ప్రైవేటీకరణను ప్రోత్సహించే విధంగా ఉన్న నూతన విద్యా విధానం (ఎన్.ఇ.పి 2020) ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తున్న సంఘంగా ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ అలుపెరుగని కృషి చేస్తున్నామన్నారు. గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవి ఉపాధ్యాయులకు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను మార్చు చేయాలన్నారు. కుటుంబ సంక్షేమ నిధి (ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్) పథకంలో భాగంగా అకాలంగా మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు 6 లక్షల రూపాయలు అందజేస్తూ ఆ కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటూ సామాజిక బాధ్యతతో పని చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సోమశేఖర్, మల్లారెడ్డి, యు.టి.ఎఫ్ సీనియర్ నాయకులు కుసుమ భద్రయ్య, అట్ల వెంకటేశ్వర్లు, పట్టాభి, జిల్లా ప్రధానకార్యదర్శి సి. సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, మర్రి అన్నాదేవి, కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, కార్యదర్శులు పాక శ్రీనివాస్, జి.విజయ్, టి.లింగమూర్తి, తాబేటి కుమార్, కొంగర రవీందర్, కె.రమేష్, డి.సమ్మక్క, నామోజు శ్రీనివాస్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గుండు కరుణాకర్, సభ్యులు పోశాల కుమారస్వామి, ఎఫ్.డబ్ల్యూ.ఎఫ్ కన్వీనర్ టి.వి.సత్యనారాయణ, కేజీబీవి కన్వీనర్ టి.రేణుక, మండల బాధ్యులు యం.డి. రాయబోస్, రామ్ మోహన్ రావు, అర్జున్ సాగర్, చంద్రశేఖర్, పి.కుమారస్వామి, వి.రాజు, ఎస్.రమేష్, సంపత్, అరవింద్ కుమార్, మహేష్, రాజయ్య, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, రవీందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

---

## కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం
# రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్లు కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్

కేయూ, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే 1000 కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి యూనివర్సిటీ అధ్యక్షులు చెన్నూరి సాయి కుమార్ అధ్యక్షత వహించగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా యూనివర్సిటీ తర్వాత రాష్ట్రంలో రెండవ అతి పెద్ద యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ అని అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ఎంతో మంది మేధావులు చదువుకొని దేశంలో గొప్ప స్థాయి లో ఉన్నారన్నారు. ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీ అనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందుల్లో కూరుకుపోయిందని పేర్కొన్నారు. విద్యార్థులకు సరిపడా హాస్టల్స్ భవనాలు లేవన్నారు. విద్యార్థులు చదువుకునే డిపార్ట్మెంట్ భవనాలు కొన్ని శిథిల వ్యవస్థలో ఉన్నాయన్నారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్స్ కూడా లేవన్నారు. కొన్ని ల్యాబ్స్ ఉన్న పనిచేయడం లేదని తెలిపారు. యూనివర్సిటీలో రహదారులు పలుచోట్ల బాగులేవని అలాగే ఇంజనీరింగ్ విద్యార్థులు డిపార్ట్మెంట్కు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం డిపార్ట్మెంట్స్ కి నడిచి వెళ్తున్నారని తెలిపారు. వారికి బస్సు సౌకర్యం కావాలన్నారు. యూనివర్సిటీ చుట్టు ప్రక్కల ప్రహరిగోడ లేదు అన్నారు .దీని వలన యూనివర్సిటీ భూములు కొన్ని కబ్జాకు కూడా గురి అవుతున్నాయి అన్నారు. కాకతీయ




యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని ముందు ఉండి నడిపించిందని పేర్కొన్నారు. ఇంత చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీ అనేకమైన సమస్యలతో ఉండడం చాలా బాధాకరమన్నారు. ఇన్ని సమస్యలతో కూడుకున్న కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇప్పుడు జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో కాకతీయ యూనివర్సిటీకి 1000 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాకతీయ యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు మల్లేష్, సురాజ్, రాహుల్, ప్రణయ్ ,రఘు, రవితేజ ,సమ్మయ్య, శీను, రమేష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు

---

## తెలంగాణ హైకోర్టు కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్గా మోరే శశి కిరణ్ రెడ్డి



భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు రాజిరెడ్డి- వెంకట రమణ ల కుమారుడు ప్రముఖ న్యాయవాది మోరే శశి కిరణ్ రెడ్డిని తెలంగాణ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్గా కేంద్ర ప్రభుత్వం నియమించింది. కేంద్ర న్యాయశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నియామకంతో రాబోయే మూడు సంవత్సరాల పాటు మోరే శశి కిరణ్ తెలంగాణ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించనున్నారు. న్యాయ రంగంలో ఆయనకు ఉన్న అనుభవం, నిబద్ధత, న్యాయ పరిజ్ఞానాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ బాధ్యతలను అప్పగించినట్లు న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సాధారణ రైతు అయిన మోరే రాజిరెడ్డి- రమణ దంపతుల కుమారుడైన న్యాయవాది మోరే శశికిరణ్ రెడ్డి కి ఇలాంటి కీలక బాధ్యత దక్కడం గర్వకారణమని, బంధువులు, స్థానిక ప్రజలు, న్యాయవాద సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ,మోరే శశి కిరణ్ కి పలువురు అభినందనలు తెలిపారు.

# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 24 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యాలయంలో ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు పాల్గొని వెంకటాపురం మండలానికి చెందిన 59 లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది అనంతరం ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వెంకటాపురం మండల మేజర్ గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ తాటి సరస్వతి ఉపసర్పంచ్ షేక్ షర్ఫుద్దీన్ ,(సన్నీ ) గార్లకు ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ జిల్లా ఉపాధ్యక్షులు మన్యం





సునీల్ బాబు కాంగ్రెస్ పార్టీయువ అధ్యక్షుడు చిట్టెం సాయి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలసాని వేణు వెంకటాపురం మండలతహసీల్దార్ ఎం వేణుగోపాల్ మురళి రమేష్ బాబు మద్దుకూరి ప్రసాద్ సర్పంచులు ఉపసర్పంచలు వార్డు నెంబర్లు నాయకులు,మహిళలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు








## గ్రామీణ వైద్యునికి ఆర్థిక సహాయం

### మల్లంపల్లి ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యుల సంఘం

జెడి మల్లంపల్లి (సూర్య మేజర్ న్యూస్): మల్లంపల్లి మండల కేంద్రంలోని గ్రామీణ వైద్యుడు బచ్చు సాంబయ్య కొద్దిరోజుల క్రితం మరణించగా మండలంలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి సాంబయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అంతేకాకుండా వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల ఆర్ఎంపి పి.ఎం.పి వైద్యుల సంఘం ప్రెసిడెంట్ డి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఎన్.దేవేంద్ర చారి, కోశాధికారి ఎండి నజీరుద్దీన్, సభ్యులు సత్తిరెడ్డి,యుగంధర్, రబ్బాని,అనిల్,సత్యనారాయణ, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో సిఆర్ఐ హౌస్ వైరింగ్ కేబుల్ లాంచ్



ములుగు, డిసెంబర్ 24, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా కేంద్రంలోని తిరుమల ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రికల్స్ ఆధ్వర్యంలో సిఆర్ఐ పంప్స్ సంస్థ నూతన హౌస్ వైరింగ్ కేబుల్ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా తిరుమల ఇంజనీరింగ్ ప్రతినిధి రవి మాట్లాడుతూ ములుగు జిల్లా రైతులు మరియు నూతన గృహ వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మెరుగైన నాణ్యత ప్రమాణాలతో సిఆర్ఐ పంప్స్ నూతన ఆవిష్కరణలను తీసుకు వస్తోందన్నారు. ఇతర కంపెనీలు చేయని విధంగా వినూత్నతతో ఉత్పత్తులను అభివృద్ధి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం సిఆర్ఐ పంప్స్ ఉద్యోగి సాయి మాట్లాడుతూ సిఆర్ఐ హౌస్ వైరింగ్ కేబుల్ అత్యాధునిక టెక్నాలజీతో తయారై భద్రత, దీర్ఘాయుష్షు, శక్తి సామర్థ్యం వంటి అంశాల్లో మెరుగైన ప్రమాణాలను అందిస్తుందని తెలిపారు. అలాగే ఈ కేబుల్ను తక్కువ ధరకే వినియోగదారులకు అందిస్తున్నట్లు వివరించారు. ఈ లాంచింగ్ కార్యక్రమానికి దుకాణ సిబ్బంది, వినియోగదారులు హాజరయ్యారు.

## వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచాలి

### సర్పంచ్ ముక్కెర స్వరూప రవికుమార్ యాదవ్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుచేసే పనులను సర్పంచ్ ముక్కెర స్వరూప రవికుమార్ యాదవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచాలని,డ్రైనేజీ కాలువలలో నిలిచిపోయిన చెత్తను తీసివేయాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచనలు చేశారు. గ్రామంలో చెత్త చెదారం లేకుండా చూడాలని, మంచి నీటి ఇబ్బందులు లేకుండా సమయానికి కుళాయి నీళ్లు సరఫరా చేయాలని, సక్రమంగా వీధి దీపాలు వెలిగేలా చూడాలన్నారు.సమస్యలుంటే వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తన దృష్టికి తీసువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.



## గొర్రెలు మేకలకు ఉచిత నట్ట నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన రేవూరి



దామెర సూర్య(మేజర్ న్యూస్) : పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యేరేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.బుధవారం దామెర మండలం ఊరుగొండ గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు మరియు మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని పరకాల ఎం ఎల్ ఎ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభిస్తూ, గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రేవూరిమాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవాలకు సరైన సమయంలో టీకాలు ఇప్పించి ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు.గ్రామాల్లో నిర్వహించే శిబిరాల్లో టీకాలు వేయించినట్లయితే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని అన్నారు. అలాగే సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న క్యాటిల్ షెడ్, షిప్ షెడ్, పౌల్ట్రీ షెడ్, అజోల్ సబ్సిడీ పథకాలను రైతులు సద్వినిగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, ఊరుగొండ సర్పంచ్ పోలెపాక శ్రీనివాస్,ఉప సర్పంచ్ శ్రావణ్ రెడ్డి,మాజీ సర్పంచ్ జక్కుల రాణి రవీందర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలిమేల మండలానికి మూడు కోట్ల నిధులు మంజూరు

### పిడబ్లుడి రోడ్ నుండి గోదావరి వరకు రోడ్డు నిర్మాణం

### మండల కేంద్ర ప్రజల చిరకాల కోరిక

### మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మండల ప్రజలు

పలిమెల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలానికి మూడు కోట్ల 24 లక్షల నిధులను రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసిన ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కు బుధవారం రోజున మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంథని నియోజక వర్గం లో 14 బీటీ రోడ్లను 12 సి.ఆర్.ఆర్ మరియు 2 డి.ఎం.ఎఫ్.టి గ్రాంట్ కి సంబంధించిన అభివృద్ధి పనులకు గాను 43 కోట్ల 93 లక్షల రూపాయల నిధులను సి.ఆర్.ఆర్ గ్రాంట్ నుండి మంజూరు చేయగా అందులో బాగంగా పలిమేల మండల కేంద్రంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి గోదావరి వరకు బీటీ రోడ్డు సుమారు మూడు కిలోమీటర్ల కు పైబడి ఉన్న రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల 24 లక్షల నిధులను ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవ తీసుకొని మంజూరు చేయడంతో మండల కేంద్ర ప్రజల చిరకాల కోరిక అయినటువంటి గోదావరి రోడ్డు నిర్మాణం ప్రారంభానికి ముహూర్తం ఖరారు కావడం తో మండల ప్రజలు సంతోషంతో మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఏసుక్రీస్తు సేవా భావం విశ్వానికి వెలుగు బాట




### బార్ అధ్యక్షులు సుదీర్

### వరంగల్ బార్ అసోసియేషన్ లో ఘనంగా ప్రీ-క్రిస్మస్

వరంగల్ లీగల్ 24 డిసెంబర్ మేజర్ న్యూస్ (సూర్య): మహనీయుడు ఏసుక్రీస్తు సేవాభావం విశ్వానికి వెలుగు బాట అని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ అన్నారు. వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం రాత్రి న్యాయవాదుల సమక్షంలో అంబేద్కర్ హాలులో క్రిస్మస్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ ప్రేమ, శాంతి, సమతా మమతలు మానవత్వానికి మహా నిధులని, సహనం క్షమా సఖ్యత,ధర్మం,దయా దీనరక్షణ, యశోధనమని తెలిపిన మానవతా మహాపురుషుడు ఏసుక్రీస్తు అని, ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, క్రీస్తు చూపిన దారిలో సమాజం నడవాలన్నారు. ఈ క్రమంలో పలువురు న్యాయవాదులు ఏసుక్రీస్తు పాటలను పాడి వినిపించారు.అనంతరం బార్ అసోసియేషన్ లో నిత్యం తమ సేవలు అందించే బార్ సిబ్బందికి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నూతన వస్త్రాలనుఅందించారు.ఈ ప్రీ క్రిస్మస్ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దండపంతుల రమాకాంత్, బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయకర్,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, సంయుక్త కార్యదర్శి ముసిపెట్ల శ్రీధర్ గౌడ్, మహిళ సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, గ్రంథాలయ కార్యదర్శి గుండా కిశోర్ కుమార్,కోశాధికారి సిరుమళ్ల అరుణ,బార్ కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి సురేష్, కలకోట్ల నిర్మల




జ్యోతి, మడిపల్లి మహేందర్, మర్రి రాజు మాచర్ల మేఘనాథ్, జాటోత్ రవి,తోటఅరుణ, సీనియర్ న్యాయవాదులు సహోదర రెడ్డి, అల్లం నాగరాజు, జీవన్ గౌడ్,గుడిమల్ల రవికుమార్, సూరం నరసింహస్వామి, ఐత ప్రసాద్, డేవిడ్ రాజ్ కుమార్, సుకన్య, ప్రవీణ, సుభాషిణి, పద్మ, వేద, భాగ్య, సుధ, పద్మావతి, అనిత, శ్రావణి, రేఖ, జయశ్రీ, సాగరిక, కవిత నాగభూషణం, ఆశీర్వాదం, నల్లా మహాత్మ, దయ్యాల సుధాకర్, దయాన్ శ్రీనివాసన్, రామగోని నరసింహారావు, బండి అనీల్ కుమార్, చింత సాంబశివరావు, దుగ్గి అచ్యుత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## తాటికొండలో సమ్మక్క జాతర నిర్వహణపై సమీక్షా సమావేశం

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 24,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మారపాక సుజన శ్రీనివాస్ అధ్యక్షతన రానున్న సమ్మక్క జాతర నిర్వహణపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.నూతన వార్డు సభ్యులు,గ్రామ పెద్దలుగత సమ్మక్క జాతర కమిటీతో చర్చించారు. గతంలో ఏవిధంగా నిర్వహించారు వాటిపై పున: సమీక్షా చేసి గౌరవ సభ్యులు,కమిటీ సభ్యుల ద్వారా సలహాలు సూచనలు తీసుకొని జాతరను దిగ్విజయం చేయడానికి కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.అదేవిధంగా జిట్టే గూడెం సర్పంచ్ వార్డు సభ్యుల సలహాలు తీసుకుని కుల సంఘాలతో,గ్రామాల పెద్దలతో చర్చించి రెండు గ్రామాల సర్పంచులు కలిసి జాతరను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడమ కట్టమల్లు, పంచాయతి కార్యదర్శి ఏదునూరి సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్,వార్డు సభ్యులు మారపాక వైఎస్ ఏలీయా ,మారపాక అశోక్,బొల్లం శోభ,బొల్లం నాగరాజు,డా.వైట్ల భిక్షపతి,



పండుగ నర్సయ్య,దుబ్బాక నవ్య,నలిమేల కోమలత,పెరబోయిన కుమార్, బిల్ కలెక్టర్ పోకల నరేష్,కారొబార్ సలీమ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ-ఆర్గన్ ఫెయిల్యూర్ నుంచి ప్రమాద బాధితుడిని కాపాడిన వరంగల్ మెడికవర్ వైద్య బృందం

## - ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోడ్డు ప్రమాద బాధితుడిని కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు



వరంగల్, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య, వరంగల్‌లోని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు అత్యంత క్లిష్టమైన, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక రోడ్డు ప్రమాద బాధితుడిని తమ అసాధారణ వైద్య నైపుణ్యంతో కాపాడి పునర్జన్మ ప్రసాదించారు. తీవ్రమైన గాయాలతో, అపస్మారక స్థితిలో ఆసుపత్రికి వచ్చిన బాధితుడికి కుడి కాలికి 'ఫ్లోటింగ్ ని ఇంజరీ', ఎడమ చేతికి తీవ్రమైన ఫ్రాక్చర్, పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తుల్లో రక్తం చేరడం వంటి అత్యంత సంక్లిష్ట సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. విపరీతమైన రక్తస్రావం కారణంగా రోగి 'హైపోవోలెమిక్ షాక్'కు గురై, రక్తం గడ్డకట్టే సామర్థ్యం కోల్పోవడం , శ్వాసకోశ వైఫల్యం, బహుళ అవయవాల పనితీరు దెబ్బతినడం వంటి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో మెడికవర్ హాస్పిటల్స్ నిపుణుల బ ృందం ఏకీక ృత 'గోల్డెన్ అవర్' ప్రోటోకాల్స్‌ను అమలు చేసి బాధితుడి ప్రాణాలను కాపాడడంలో విజయం సాధించారు. చికిత్స ప్రక్రియపై కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ రత్న కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ రోగి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్న సమయంలో మేము 'డ్యామేజ్ కంట్రోల్ ఆర్థోపెడిక్స్' పద్ధతిని ఎంచుకున్నాము. మినిమల్లీ ఇన్వేసివ్ ఫిక్సేషన్ ద్వారా రక్తస్రావాన్ని అరికట్టి, విరిగిన ఎముకలను స్థిరీకరించడం ద్వారా రోగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం నుండి తప్పించగలిగామని వివరించారు. చికిత్సలో భాగంగా రోగికి ఏకంగా 15 యూనిట్ల రక్త మార్పిడి చేయాల్సి వచ్చింది. ఐసీయూలో 22 రోజుల పాటు నిరంతర పర్యవేక్షణ అవసరమైన ఈ కేసులో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శ్రావణ్ కుమార్ జోగు, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ లక్ష్మీ దీపక్, ఎమర్జెన్సీ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్ సాధక ృష?ల బ ృందం సమన్వయంతో పనిచేసింది. "మల్టీ-ఆర్గన్ ఫెయిల్యూర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా అత్యాధునిక లైఫ్ సపోర్ట్ సిస్టమ్స్ మరియు నిరంతర వైద్య పర్యవేక్షణ వల్లే బాధితుడిని కోలుకునేలా చేయగలిగామని వైద్య బ ృందం పేర్కొంది.వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ కేవలం వైద్య చికిత్స అందించడమే కాకుండా, అత్యాధునిక ట్రామా కేర్ మౌలిక సదుపాయాలు, వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో సాధ్యం కాని దానిని సాధ్యం చేసి చూపింది. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు తాము నిరంతరం సిద్ధంగా ఉన్నామని, ఈ ఘనత తమ వైద్య బ ృందం యొక్క అంకితభావానికి మరియు ఆసుపత్రిలోని అంతర్జాతీయ స్థాయి వైద్య సదుపాయాలకు నిదర్శనమని మెడికవర్ యాజమాన్యం ప్రకటించింది.

# పేదలకు 'ఉపాధి'ని దూరం చేస్తే సహించం

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య

హనుమకొండ టౌన్, డిసెంబర్ 24 ,మేజర్ న్యూస్ సూర్య, పేదలకు ఉపాధిని దూరం చేస్తే సహించమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చుక్కయ్య అన్నారు. బుధవారం అంబెద్కర్ విగ్రహం వద్ద సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేసిన సవరణలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన లిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న కుట్రలను వివరించారు. కష్టజీవులు, వ్యవసాయ కార్మికులకు నష్టం జరుగుతుందని, వలసలు భారీగా పెరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ పేరు ఉండడం యాద ృఛికం కాదని, పేదల కోసం జరిగిన పోరాటాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకునేందుకు మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందని చుక్కయ్య పిలుపునిచ్చారు. పేదలకు అన్నం పెట్టే మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాలని, చట్ట సవరణలను విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల చక్రపాణి, రాగుల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు టి.ఉప్పలయ్య, గొడుగు వెంకట్, మంద సంపత్, కె.లింగయ్య, ఎల్.దీప నాయకులు మంద మల్లేశం, రాజేందర్, ఎం.రమాదేవి, నిమ్మల విజేందర్, మాటూరి సమ్మయ్య, శ్రీను , కదిరి సుదర్శన్, రమేష్ నాయక్, ఉమాకార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపిక



కేసముద్రం,డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 25 నుండి 27 వరకు మహబూబాద్ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి పందుల గణేష్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు.గణేష్ గతంలో అనేక రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలలో పాల్గొనట్లు తెలిపారు.ఎంపికైన గణేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యా యులు బందెల రాజు, గంగుల శ్రీనివాస్,పి. నరసింహారెడ్డి,ముదిగిరి సదయ్య,సురేష్,కే. శ్రీనివాస్, కుమారస్వామి, గంధ సిరి శ్రీనివాస్,భద్ర సింగ్,మదన్మోహన్, కల్లూరు శ్రీనివాస్,ఆకుల మధు,యాదగిరి, కడారి శ్రీనివాస్, క ృష్ణవేణి, శ్రీవిద్య, జ్యోతి, నీలిమ, సమీనా, లక్ష్మీ కుమారి, విజయ్ చందర్,నాగయ్య తదితరులు అభినందించారు.

# లెప్రసీ వేతనాలు చెల్లించాలని ఆశ వర్కర్ల ధర్నా

## - మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న అదనపు వేతనాలు చెల్లించాలి





కన్నాయిగూడెం, డిసెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య) కన్నాయిగూడెం మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లేప్రసి సర్వే చేయాలని ఆశా వర్కర్లను అన్ని జిల్లాలలో ఆరోగ్య శాఖ అధికారులు ఆదేశిస్తున్నారు ప్రజలకు సేవలు అందించడానికి ఆశా వర్కర్లు నిరంతరం సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము కానీ లెప్రసీ సర్వేకు అదనంగా డబ్బులు చెల్లిస్తారా? లేదా ?అనేది ప్రశ్నార్థకంగా మారింది .కొన్ని జిల్లాలలో ఆశాలకు డబ్బులు చెల్లించాలని పైనుండి మాకు ఆదేశాలు రాలేదనిఅధికారులు అంటున్నారు మరికొందరు అధికారులు మీరు సర్వేలు చేయండి తర్వాత చూస్తామంటున్నారు ప్రతి సంవత్సరం ఇలానే డ్యూటీలు చేస్తున్నాము కానీ గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ అదనపు డబ్బులు రావట్లేదని ఆశాలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అదనపు వేతనాలు చెల్లించకుండా ఆశలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేయాలని చూస్తుందనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే నిత్యవసర సామాన్లకు అధిక రేట్లు పెరిగాయని ఆశ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీస వేతనం 18000 ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

- ఆయిల్ పామ్ కొత్తగా నాటుట
- గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు
- నూతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కల్పిస్తున్నాము.
- పంట మార్పిడితో అధిక ఆదాయం
- ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలుగా పుచ్చ, దోస, కూరగాయల సాగు
- జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న విస్తీర్ణం
- బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు, మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు -ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం
- జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న



మహబూబాబాద్, డిసెంబర్.24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని పలు గ్రామాలల్లో బుదవారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న ఆయిల్ పామ్ తోటలను సందర్శించి రైతులకు మేలైన యాజమాన్య పద్దతులను అంతర పంటలుగా పుచ్చ, దోస, కూరగాయలు మొదలైన పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని విజ్ఞప్తి చేశారు.మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.అనంతరం మామిడి తోటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు మరియు అంతర పంటల సాగుపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికారాలు టి. విజయపాల్ రెడ్డి, వై. అనిల్, జే. అఖిల్, కె. రామ్ రంజిత్, టి. నీరజ, రైతులు మురళీధర్ రావు, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ

## - గుడి వంశీధర్ రెడ్డి



లింగాలఘణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘనపురం మండల కేంద్రం గుమ్మడివెల్లి గ్రామంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి హెర్మోన్ గాస్పెల్ మినిస్ట్రీస్ - గుమ్మడవెల్లి వారు నిర్వహించిన క్రిస్మస్ సెలెబ్రేషన్స్ లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ కొల్లూరి శివ కుమార్,స్థానిక సర్పంచ్ శ్రీ ఆముదల సుమలత రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ బొల్లంపల్లి నాగేందర్, మార్కెట్ డైరెక్టర్ శ్రీ నీలం మోహన్, మాణిక్యపురం సర్పంచ్ చౌదరిపల్లి విజయ్ భాస్కర్, స్థానిక ఉపసర్పంచ్ కూకట్ల శ్రీను, గ్రామాశాఖ అధ్యక్షులు శ్రీ ఐలయ్య , గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.



# రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ సభ్యుడిగా లక్ష్మీనారాయణ నాయక్



జనగామ టౌన్ డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఐఎంఎ యాక్షన్ కమిటీ, యాంటీ-క్వాకరీ కమిటీ సభ్యులుగా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన డా. లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ నియమితులయ్యారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నెరవేరుస్తాను" అని తెలిపారు.ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిషన్, అశోక్, స్టేట్ ఫైనాన్స్ సెక్రటరీ దయాల్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపారు.డా. లక్ష్మీనారాయణ నాయక్‌కు ఈ నియామకం, తెలంగాణలో వైద్య, ప్రజారోగ్య రంగ అభివృద్ధికి ఆయన మరింత కృషి చేయడానికి ప్రేరణగా నిలుస్తుందని తెలుస్తోంది.

# పేదల పెన్నిధి కాంగ్రెస్ ప్రభుత్వం

## - కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి





బచ్చన్నపేట డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట లో జరిగిన పలు కార్యక్రమాలలో హాజరైన రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, బచ్చన్నపేటలో మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సలేంద్రి కనకయ్య కు సీఎంఆర్ చెక్కును అందించారు అనంతరం పట్టణ అధ్యక్షులు మహాత్మ చారి సోదరుడి ఇంట్లో జరిగిన శుభకార్యానికి హాజరయ్యారు తర్వాత కొన్నె గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త యాట కమలాకర్ మరణించగా వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించి కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మహమ్మద్ మసూద్ నల్లగొని బాలకిషన్ బండ నాగారం సర్పంచ్ ఇజ్జగిరి రాములు మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి గుర్రం బాలరాజ్ దిడిగ రమేష్ దతరపు నరేష్ శ్రీను బాల్నే రాజేష్ వెంకట్ రెడ్డి సిద్ధిరాములు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు నట్టల నివారణ తప్పనిసరి

- పశుసంవర్ధక వైద్యాధికారి సోమశ్రీనివాస్
- సర్పంచ్ చైతన్య ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ



నెల్లికుదురు డిసెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) మూగ జీవాలైన పశువులకు నట్టల నివారణ తప్పనిసరి అనిపశుసంవర్ధక వైద్యాధికారిసోమ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో నూతన సర్పంచ్ చైతన్య నాగరాజు,ఉపసర్పంచ్ కోమ్మనబోయిన మల్లయ్య, డాక్టర్ సోమ శ్రీనివాస్, ఓఎస్ఓ ఐలయ్యఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు ఉచితనట్టలమందులను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గొర్రెల మేకల పెరుగుదలకు నట్టలను నివారించడమే సరైన మార్గమని గొర్రెలు మేకలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘంమండల కార్యదర్శి కోమ్మనబోయినవెంకన్న,సంఘ సభ్యులుపెద్దగొల్ల ఉప్పలయ్య,కడబోయిన శ్రీను,కొమ్మనబోయిన శ్రీశైలం, ముత్తయ్య,కొమురయ్య,జక్కుల చంద్రయ్య, గువ్వ ఉప్పలయ్య,పాయిలి వెంకన్న, బద్దెమల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజుయాదవ్, బైస రాజేష్,బిజెపి నాయకులు దుస్స యాకయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు
- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం
- కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టాలి
- కాలువల ద్వారా గ్రామాలలో చెరువులు, కుంటలు నింపుకోవాలి
- ఏమైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి రావాలి
- నేను కాంగ్రెస్, బిఆర్ఎస్, ఇండిపెండెంట్ అనే ఆలోచన మానుకోవాలి
- ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి,ఎల్లప్పుడూ తోడుగా, అండగా ఉంటాను
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి





లింగాలఘణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేసుకుందాం. మనందరం కలిసి గ్రామాల అభివ ృద్ధికి, ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుదాం. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు చేయూత అందించే పథకం కల్యాణ లక్ష్మి పథకం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాల ఘనపూర్ మరియు రఘునాథపల్లి మండల కేంద్రాలలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగాలఘణపూర్ మండలానికి సంబందించిన 60మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 60లక్షల 06వేల 960రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ : కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివ ృద్ధి కోసం క ృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నాకు అవకాశం ఇస్తే లింగాలఘణపూర్,రఘునాథపల్లి మండలాలకు గోదావరి జలాలు తీసుకువచ్చి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం అశ్వరావుపల్లి, నవాబ్ పేట రిజర్వాయర్లను నింపి కాలువల ద్వారా రెండు మండలాలకు సాగు నీరు తీసుకువచ్చానని తెలిపారు. రెండో పంటకు సైతం పూర్తి స్థాయిలో సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కొత్తగా ఎంపికైన సర్పంచులు మీ మీ గ్రామాలలో చెరువులు, కుంటలను కాలువల ద్వారా నింపుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే నా ద ృష్టికి తీసుకువస్తే పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. నేను కాంగ్రెస్, బిఆర్ఎస్, ఇండిపెండెంట్ అనే ఆలోచనను మానుకోవాలని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలని ఎన్నికల తర్వాత అభివ ృద్ధి పైన మాత్రమే ద ృష్టి పెట్టాలని వెల్లడించారు. ఎల్లపుడు మీ అందరికీ తోడుగా, అండగా ఉంటానని రాజకీయాలకు అతీతంగా గ్రామాలను, నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేసుకుందామని చెప్పారు. మనందరం కలిసి గ్రామాల అభివ ృద్ధికి, ప్రజా సంక్షేమానికి పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తున్నాయని వెల్లడించారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్, తహసీల్దార్ రవీందర్, ఎంపీడివో శివ శంకర్ రెడ్డి, ఇతర అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## అతి చిన్న వయసులోనే సర్పంచ్ పదవిని పొందిన బాదావత్ సుధారాణి



నెల్లికుదురుడిసెంబర్ 24 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్ని కలలో మొదటి విడతలో భాగంగా డిసెంబర్ 11న జరిగిన ఎన్నికలలో మండలంలోని పెద్ద తండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా బిజెపి మండల కార్యదర్శి సురేష్ నాయక్ సతీమణి బాదావత్ సుధారాణి గెలుపొందారు. డిసెంబర్ 22న నూతన సర్పంచ్‌గా అతి చిన్నవయసు(21)లోనే బాధ్యతలు స్వీకరించింది. బుధవారం ఆమె మాట్లాడుతూతండానుఅభివృద్ధి చేయాలన్నదే తన ఆశయమని తన ఆశయం ఇంత త్వరగా నెరవేరినందుకు తండా వాసులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తను అనుకున్న ఆశయాలకు తగిన విధంగాతండాను అభివృద్ధి చేస్తానని,నూతన ఆధునీకరణకు అనుగుణంగా తండాను అభివృద్ధి చేస్తానని అన్నారు.

## ప్రమాణ స్వీకారం రోజు నుండే అభివృద్ధి బాట

- గ్రామాభివృద్ధే మా ప్రధాన లక్ష్యం
- దంతాలపల్లి గ్రామ సర్పంచ్ పొన్నోటి బాలాజీ





దంతాలపల్లి, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ నూతన సర్పంచ్ పొన్నోటి బాలాజీ ప్రమాణ స్వీకారం రోజే తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. బేడ బుడగ జంగం కాలనీతో పాటు తాగునీటి ఇబ్బందుని ఎదుర్కొంటున్న కాలనీలో మూడు బోర్లు వేయించారు. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంఘాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతాలపల్లి గ్రామ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యమని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేస్తామని,ప్రజల మద్దతుతో రెట్టింపు ఉత్సాహంతో గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి అధికారికంగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు నుండే అభివ ృద్ధి పనులను ప్రారంభించడం సంతోషకరమని గ్రామస్తులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెంకన్న గారు మరియు మహిళా మహిళా అధ్యక్షురాలు దాసరి జానకి, మార్క పద్మ,బుర్ర మంజుల,మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకయ్య,మాజీ ఉపసర్పంచ్ బొల్లు వీరన్న,గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ కేసు విచారణ చేసిన ఏసీపి



బచ్చన్నపేట డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) :బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎలక్షన్ లో తమకు సపోర్టు చేయలేదని కులం పేరుతో దూషించడని నమోదయిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును బుధవారం జనగామ ఏసిపి నితిన్ చేతన్ పాండరి బుధవారం నాగిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి గ్రామపంచాయతీ వద్ద విచారణ చేపట్టారు కులం పేరుతో దూషించాడని చేసిన ఫిర్యాదును ఫిర్యాదు దారులను మరియు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట సీఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హమీద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 24.బయ్యారం మండల కేంద్రంలో క్రీస్తు ప్రార్థన మందిరంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రభువు ఆశీర్వాదలు తీసుకున్నారు.. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,విరబోయిన సంపత్ యాదవ్,వెంకటపతి,ఆర్ఐ లు సందీప్, ఉపేందర్,పగడాల శ్రీనివాస్,కత్తి రమేష్, వల్లల వెంకన్న,వజ్జ సమత, గణేష్,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు నూతన సర్పంచ్ సునీత కొమ్మాలు ను సన్మానించిన అబ్దుల్ కలాం వాకర్స్



గూడూరు డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ): గూడూరు మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్ లను బుధవారం రోజు అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న అధ్యక్షతన గ్రౌండ్లో ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ కొమ్మాలు అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్కు గౌరవ అధ్యక్షులు ఉండడం గతంలో మా అసోసియేషన్కు వెన్ను దన్నుగా నిలిచి అసోసియేషన్ ముందు నడపడంలో తన పాత్ర పోషించారని కొనియాడారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ మనలో ఒకరు సర్పంచిగా ఉండడం మన అద ృష్టం అని వారు గూడూరు ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. అసోసియేషన్ గౌరవ సలహాదారులు సీఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ కొమ్మాలు గతం నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఇకముందు కూడా యువకులు మత్తు పానీయాలు గంజాయి సేవించకుండా ప్రత్యేకమైన చొరవ తీసుకొని ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.సర్పంచ్ సునీత కొమ్మాలు మాట్లాడుతూ నేను మీలో ఒకరిని మీతో ఒకడినని మీరిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో వాకింగ్ చేయడానికి గాను మైదానాన్ని ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్ పెట్టడానికి నా వంతుగా నేను క ృషి చేస్తానని మన అబ్దుల్ కలాం వాకర్ అసోసియేషన్కు ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎండి కాసిం, ఉపాధ్యక్షులు మండల వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శి డాక్టర్ గోపినాథ్,కార్యదర్శి వీరన్న, క్రీడా కార్యదర్శి పెనుక ప్రభాకర్,అయినబోయిన వీరయ్య శ్రీనివాస్ పూర వెంకన్న శ్యామ్ మల్లేష్ పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు నమోదు తప్పనిసరి

## – వ్యవసాయ అధికారి కే.రాజు






బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 24. మండలంలో సాగు చేసే ప్రతి రైతుగా నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి కే. రాజు అన్నారు.ఇసుక మేది గ్రామంలో సర్పంచ్ కృష్ణకుమారి అధ్యక్షతన రైతుల అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కే.రాజు బుధవారం నిర్వహించారు.ఈ సందరరేగా ఏఓ రాజు మాట్లాడుతూ సాగు చేసే పట్టా పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ అనుసంధానం చేసియున్న రైతు సదరు వ్యవసాయ విస్తరణ అధికారి క్లస్టర్ లేదా మీసేవ కేంద్రాలలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. వీటి వలన ఎరువులు,విత్తనాలు ప్రతి రైతుకు సక్రమంగా అందే విధంగా మార్గం సుగమమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ తేజస్విని, గ్రామ రైతులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా తుంపిల్ల శ్రీనివాస్

## – అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్స్‌గా యెడ్లపల్లి బృందాధరరావు, నలుసాని ప్రభాకర్‌రెడ్డి నియామకం







కేసముద్రం,డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులయ్యారు.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమించింది.ఈ పదవిలో మూడేళ్ల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు కొన సాగుతారు. తెలంగాణ హైకోర్టు అన్ని జిల్లాల పరిధిలో కేంద్ర ప్రభుత్వం తరపున కేసులను ఆయా కోర్టులలో వాదించేందుకు స్టాండింగ్, అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్స్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా మహబూబాబాద్ జిల్లాకు గాను స్టాండింగ్ గవర్నమెంట్ కౌన్సిల్ గా తుంపిల్ల శ్రీనివాస్, అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా యెడ్లపల్లి బ ృందాధరరావు, నలుసాని ప్రభాకర్ రెడ్డిలను నియమించారు. న్యాయవాది తుంపిల్ల శ్రీనివాస్ గత 20 సంవత్సరాలుగా పలు సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించడానికి కృషి చేశారు.గతంలో సైతం అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గా పని చేశారు. తెలంగాణ సాధన ఉద్యమంలో క్రియా శీలకంగా పాల్గొని, అణగారిన వర్గాల ప్రజలకు అండగా న్యాయవాద వ ృత్తిని కొనసాగిస్తూనే రాజకీయపరంగా వాళ్ళ హక్కులను కాపాడుట కోసం తను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి రాజకీయపరమైన ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యార్థి దశ లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో చురుకుగా పాల్గొన్నారు.ఈ నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు,కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఒద్దిరాజు రామచంద్రరావు, బీజేపీజిల్లా అధ్యక్షుడు వల్లభ వల్లభ వెంకటేశ్వర్లుకు వారు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్‌పిఓ) సభ్యత్వ స్వీకరణ అవగాహన సమావేశం





లింగాలఘనపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యత్వ స్వీకరణ, అవగాహణ సమావేశం పర్సన్ ఇంచార్జ్ బీ దివ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్ మట్లాడుతూ ప్రతి రైతు ఉత్పత్తి దారుల సంస్థ ( ఎఫ్ పి ఓ ) లో 2000 రూ వాటా దానం, అలాగె ప్రభుత్వం నుండి ఇక్విటి గ్రాంట్ 2000 రూ జమ చెయ్యడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని ఇందులో చేరిన ప్రతి రైతు తన వ్యవసాయం కొరకు ఉపయోగపడే ఎన్నో ప్రత్యేకమైన సదుపాయాలు కల్పించడం జరుగుతోంది అని అన్నారు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి నగణరాయణ, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ మల్ల శ్రీశైలం, ఫ్యాకల్టీ రాజయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన

- సర్పంచ్‌కు జరిగిన అవమానం పై నిరసన
- స్టేజీ మీద చోటు లేదు.. సర్పంచ్‌ను పక్కన పెట్టిన అధికారులు
- ప్రోటోకాల్‌కు పాతర సర్పంచ్‌కు తప్పని అవమానం
- సర్పంచ్‌కు అవమానం.. తహశీల్దార్‌తో తీవ్రస్థాయిలో గొడవ



లింగాలఘణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తీవ్ర ప్రోటోకాల్ ఉల్లంఘన చోటుచేసుకుంది. స్థానిక ప్రజాప్రతినిధి అయిన సర్పంచ్‌ను ఎమ్మార్వో (తహశీల్దార్) కనీసం స్టేజీ మీదకు ఆహ్వానించకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ లేదా మండల స్థాయిలో జరిగే ఏ అధికారిక కార్యక్రమమైనా స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో జరగాలి. కానీ, నేడు జరిగిన చెక్కుల పంపిణీలో ఎమ్మార్వో గారు ఉద్దేశపూర్వకంగానే సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు ని మరియు అన్ని గ్రామాల సర్పంచులను స్టేజి మీదకు పిలవడం విస్మరించారు. ప్రజలచే ఎన్నుకోబడిన ఒక సర్పంచ్‌కు కనీస గౌరవం ఇవ్వకపోవడం అంటే ఆ గ్రామ ప్రజలను అవమానించడమే. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ :"ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో మేము నిరంతరం క ృషి చేస్తున్నాం. కానీ అధికారులు ఇలాంటి వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. కావాలనే రాజకీయ ఒత్తిళ్లకు లోబడి అధికారులు ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కుతున్నారు. జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి."ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించని తీరును నిరసిస్తూ ఉన్నతాధికారులకు మరియు జిల్లా యంత్రాంగానికి రాతపూర్వక ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచులు వారి మద్దతుదారులు తెలిపారు.





## నూతన సర్పంచుని సన్మానించిన మెకానిక్ యూనియన్ సభ్యులు



బచ్చన్నపేట డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండల కేంద్రంలో నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆల్వాల నర్సింగరావును మెకానిక్ యూనియన్ అధ్యక్షులు కర్నాల వేణుగోపాల్ మాజీ ఎంపిటిసి ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షులు ఎండి చెక్కుకోశాధికారి మేక యాదగిరి,సభ్యులు ఆరే రాము, క్రాంతి కుమార్, తందల భాస్కర్,నవీన్ కుమార్,రక్షణ భాస్కర్,కుమారస్వామి,నాగరాజు, అనిల్ కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్,ఉప సర్పంచ్‌లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

### - హరిప్రియ నాయక్



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 24. బయ్యారం మండలంలో డిసెంబర్ 14 న జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందిన సందర్భంగా వారిని వివిటి ఫంక్షన్ హాల్ లో పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచులను,ఉపసర్పంచులను ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ వారిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సమావేశంలో హరిప్రియ మాట్లాడుతూ రాబోయే ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికలలో ఎంపీపీ,జడ్పీటీసీని కైవసం చేసుకోవాలని పార్టీ నాయకులను కోరారు. 29 పంచాయతీ పరిధిలో 8 పంచాయతీలలో బిఆర్ఎస్ సర్పంచులను గ్రామ ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,ఆంగోత్ శ్రీకాంత్ నాయక్,ఏనుగుల ఐలయ్య,బానోతు శ్రీను నాయక్,మండల ఉపాధ్యక్షులు బానోతు మురళి బానోతు లక్ష్మణ్ నాయక్,జెర్పుల శ్రీను నాయక్, మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న,ఇస్లావత్ వీరన్న,పొడుగు సుగుణ,రేఖ యాకన్న,తొట్టి అనిల్, అజ్మీర కల్పన సునీల్ నాయక్,బైగల వీరబాబు,కొండల్ నాయక్,శోభన్, శ్రీకాంత్,ఉదయ్,బట్టు మధుకర్,అల్లం వెంకన్న, తాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయం మంజూరు చేయాలని కలెక్టరేట్ పరిపాలన శాఖ అధికారి ఏవోకు మెమరాండం



జనగామ టౌన్ డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణ నాగరత్న సేవా సంఘం అధ్యక్షులు బిర్రు ఇస్తారీ..ఆధ్వర్యంలో జనగామ కు నవోదయ విద్యాలయం మంజూరు చేయాలని కలెక్టరేట్ పరిపాలన శాఖ అధికారి ఏవో శ్రీకాంత్ కు మెమరాండం ఇవ్వడం జరిగింది జిల్లాలో మౌలిక సదుపాయాలు ఉన్నాయి నిరుపేద విద్యార్థులు ఇతర జిల్లాలకు చదువుకోవలసిన పరిస్థితి వచ్చింది జనగాం జిల్లాకు ఉన్నత విద్య అవకాశాలు అన్ని సౌకర్యాలు ఉన్నాయి అందుకే నవోదయ విద్యాలయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనగామ కు మంజూరు చేసి విద్య ను అందరికీ అందించాలని ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు మంజూరు కొరకు క ృషి చేయాలని ఈ కార్యక్రమంలో బొద్దుల శ్రీనివాస్.. బిర్రు. నరేష్..బిర్రు మధుబాబు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తతే ఆయుధం



**- మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతిరావు**

కురవి డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తతే ఆయుధమని మహబూబాబాద్ డీఎస్పీ ఎన్. తిరుపతిరావు అన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాలను సంతరించుకుంటున్న నేపథ్యంలో ప్రజలు ఏమర పాటుగా వుండరాదని అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమంలో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ, టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని ఆయన అన్నారు .ఆన్‌లైన్ పరిచయాల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. లోన్ యాప్స్, బెట్టింగ్ యాప్స్ వాడటం వల్ల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరస్తుల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పోలీస్, సీబీఐ అధికారులమని చెప్పుకుంటూ వీడియో కాల్స్ చేసి మోసాలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని, అలాంటి కాల్స్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని తెలిపారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న సైబర్ నేర కేసులను వారికి వివరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ ,ఏ ఎస్సై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు చేయూతనందించిన సర్పంచ్





గూడూరు డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య ): గ్రామపంచాయతీ పరిధిలో చెందుగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి కనకమ్మ, సదువాల పెద్ద ఎల్లమ్మ లు ఇటీవల మృతిచెందగా బుధవారం రోజున గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సునీత కొమ్మలు నాయక్ మృతుల చిత్రపటాలకు పూలమాలతో నివాళులర్పించి మ ృతుల కుటుంబాలను పరామర్శించి తక్షణసాయంగా ప్రతి.కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్,జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య, మండల కార్యదర్శి సూర గంగయ్య,మేజర్ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు. ధరావత్ కిషన్, ఓట్ల రాజేష్ శిరీష,చిర్రబోయిన కుమార్, ఇనుముల ఏకాంబరం, టౌన్ కార్యదర్శి సూర శ్రీను,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి సునీల్,పేరాల సురేందర్,పానుగంటి వీరస్వామి, చాంద్ పాషా,బుర్ర జోగయ్య. నాగేల్లి వీరస్వామి, శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చప్పట్ల రాము,బోడ రవి వర్మ, గడ్డం వినయ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ జడ్పీటీసీ

## - కొల్లూరి శివ కుమార్, గుడి వంశీధర్ రెడ్డి





లింగాలఘణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : శాంతి దూత అయిన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, మండల ప్రజలందరికీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ మరియు మాజీ జడ్పీటీసీ గుడి వంశిధర్ రెడ్డి హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ:యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, సహనం మరియు త్యాగ నిరతి మానవాళికి ఎల్లప్పుడూ మార్గదర్శకాలని కొనియాడారు. సమాజంలో అందరూ సోదరభావంతో, శాంతియుతంగా కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, వెలుగులు నింపాలని, దేవుని ఆశీస్సులు మండల ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ లౌకికవాదానికి కట్టుబడి ఉంటుందని, అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ ప్రజలందరి సంక్షేమం కోసం క ృషి చేస్తామని ఈ సందరరేగా వారు పునరుదౌటించారు.

# నట్టల నివారణతోనే జీవాలలో వ్యాధినిరోధక శక్తి

## - మండల పశువైద్యాధికారి తేళ్ళ రాజేందర్ యాదవ్



కురవి డిసెంబర్ 24,మేజర్ న్యూస్ (సూర్య): నట్టల నివారణ తోనే జీవాలలో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని మండల పశువైద్యాధికారి తేళ్ళ రాజేందర్ యాదవ్ అన్నారు.ప్రభుత్వం ప్రతిషా'త్మకంగా చేపట్టిన ఉచిత నట్టల మందు పంపిణీ కార్యక్రమం లో భాగంగా బుధవారం కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామంలో జీవాలకు నట్టల మందును రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రైతులు క్రమం తప్పకుండా జీవాలకు నట్టల నివారణ చేసుకోవాలని సూచించారు . మందు ద్వారా మరణాలు తగ్గి జీవాల ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు .కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల మాధవి నాగన్న,గొర్రెల పెంపకం దారులు మద్దినాల యాకన్న ,రమేష్ పశు వైద్య సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ గణేష్,జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ ఏ రేవతి, పశుమిత్ర శారద, రవి పాల్గొన్నారు.

# జనగామ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## - బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి



దేవరుప్పుల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి జనగామ జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు ప్రంపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని పేర్కొన్నారు. శత్రువులను మిత్రులుగా మార్చి, వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. జిల్లాలోని క్రిస్టియన్ సోదం˙సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికి లభించాలని అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థి స్తున్నానని అన్నారు. జనగామ జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్రమంత్రి సమక్షంలో బిజెపిలో చేరిన సర్పంచ్




భీమదేవరపల్లి, డిసెంబర్ 24(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రంగయ్యపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన మండల రజని వార్డు సభ్యులతో కలిసి బుధవారం కేంద్రమంత్రి బండి సంజయ్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందరరేగా బండి సంజయ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివ ృద్ధికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. రంగయ్యపల్లి గ్రామ అభివ ృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తామని కేంద్రమంత్రి భరోసా ఇచ్చారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి ప ృథ్వీరాజ్, నాయకులు దొంగల కొమురయ్య, మేకల రాజు, సింగం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏల సుందర్

## - పదవులు శాశ్వతం కాదు మనం చేసే పనులే శాశ్వతం

## - బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్



దేవరుప్పుల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చిట్టబోయిన మధు అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్లి మధు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్. ఈ సందరరేగా బాధిత కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఏల సుందర్ మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదు మనం చేసే పనులే శాశ్వతం అని అన్నారు. ప్రజల వెంటే ఉంటూ ... ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట వార్డు సభ్యులు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన డిసిసి అధ్యక్షురాలు ధన్వంతి లకావత్



జనగామ టౌన్ డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : క్రిస్మస్ పండుగ సందరరేగా జనగామ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ జనగామ జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లకావత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, క్షమ, సేవా భావం ఇవాళ్టి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. మతాల మధ్య సౌభ్రాత ృత్వం, ఐక్యతతోనే దేశం ముందుకు సాగుతుందని, ప్రతి పండుగ మనల్ని మరింత దగ్గర చేస్తుందని పేర్కొన్నారు.బలహీన వర్గాల సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం యేసు క్రీస్తు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని, ఆ విలువలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కాపాడుతూ వచ్చిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.ఈ క్రిస్మస్ పండుగ జిల్లా ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, ఆరోగ్యం, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మరోసారి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# జనగామ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే



జనగామ టౌన్ డిసెంబర్ 24మేజర్ న్యూస్ సూర్య : జనగామ నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

# వరికోలు రైతు వేదికపై

# అధికారులు,పాలకుల చిన్న చూపేలా

## - ప్రొజెక్టరు కంప్యూటర్ లేకపోవడంతో రైతులకు అందని వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు

## - 25 లక్షలు ఖర్చు చేసి నిర్మించి అలంకారప్రాయంగా మారిన రైతు వేదిక



నడికూడ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : పరకాల నియోజకవర్గం నడి కూడ మండలం వరి కోల్ గ్రామం ఒకప్పుడు ఆదర్శ గ్రామం. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి వరంగల్ జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో 25 లక్షలతో రైతు వేదికను నిర్మించారు. రైతు వేదిక కంప్యూటర్లు ప్రొజెక్టర్ లేకపోవడంతో రైతులకు నూతన పద్ధతులలో వ్యవసాయ చేసేందుకు అవసరమైన మెలకువలను శాస్త్రవేత్తలు రైతులకు గ్రామంలో అందడం లేదు. నడికుడ మండలంలో నాలుగు రైతు వేదిక లు ఉండగా మూడు రైతు వేదికలకు డిజిటల్ కి సంబంధించిన పరికరాలు ఫర్నిచర్ ప్రొజెక్టర్లు మంజూరు చేసి దిగించడం మూలంగా ఆయా గ్రామాలలో రైతులకు మంగళవారం సాయంత్రం సమయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆన్లైన్లో పంటలకు సంబంధించిన శాస్త్రవేత్తల సూచనలు సలహాలు డిజిటల్ రూపేనా డిస్ప్లే అవడం ఆ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు రైతులు కూడా పాల్గొని పంటలకు సంబంధించిన సమాచారాన్ని వింటున్నట్లు సమాచారం. రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు ఇతర రాష్ట్ర స్థాయి అధికారులు రైతులకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు రైతు వేదికల లో రైతులు తో సమావేశం ఏర్పాటు జరిగి కార్యక్రమం ద్వారా రైతులకు సంబంధించిన సలహాలను సూచనలను సేకరిస్తుండగా పరిష్కారం అయ్యేందుకు మార్గం ఉంటుంది. కాగా వరికోలు రైతు వేదికలో ఆ సౌకర్యం లేకపోవడం పాలకులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా అందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్నానని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని ప్రకటనలు చేస్తుండగా వరికోలు రైతు వేదిక పాలకులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా అలంకారప్రాయంగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మంజూరై పూర్తి అయిన రైతు వేదిక పాలకుల నిర్లక్ష్యం మూలంగా పరకాల నియోజకవర్గం లోని ఆదర్శ గ్రామంగా పిలవబడుతున్న రైతు వేదిక అలంకారప్రాయంగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్షానికి సంబంధించిన నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామంలో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు మంజూరై పనులు జరిగాయని పరిస్థితుల నేపథ్యంలో రైతు వేదికకు డిజిటల్ కంప్యూటర్ ప్రొజెక్టర్ మంజూరు చేయించలేకపోయామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రైతు వేదికకు ప్రాజెక్టులు కంప్యూటర్ మంజూరు చేసి ఆన్లైన్ ద్వారా రైతులకు సేవలు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ రైతు వేదికలో ఆన్లైన్ సేవలు లభించకపోవడంతో రైతులకు వ్యవసాయానికి సంబంధించిన సమాచారం తెలియడం లేదని పంటలు అమ్ముకునేందుకు మద్దతు ధర ఏ పంటను ఎక్కడ అమ్ముకోవాలని సమాచారం మార్కెటింగ్ సమాచారం తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు వేదికలో ప్రొజెక్టర్ కంప్యూటర్లు ఉన్నట్లయితే తమ సమస్యలను నేరుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారుల ద ృష్టికి తీసుకొని వెళ్లే అవకాశం ఉంటుందని దాంతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పరికరాలను మంజూరు చేసి ఆన్లైన్ డిజిటల్ సేవలందిలో చూడాలని రైతులు కోరుతున్నారు.



# కాంగ్రెస్ నుండి ఏడుగురు సస్పెన్షన్



చెన్నారావుపేట డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట: చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులను గ్రామ కాంగ్రెస్ నాయకుల నిరయం మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు ఏడుగురిని సస్పెన్షన్ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ బుధవారం తెలిపారు. చెన్నారావుపేట గ్రామంలో జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున ఏడుగురు నాయకులను సస్పెన్షన్ చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కంది నారాయణ రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధు సుధన్ రెడ్డి, కోపాకుల నీటి సంఘం చైర్మన్ ఎనగందుల జయేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా కార్యదర్శి ధోని కమలమ్మ, కాంగ్రెస్ మండల కార్యదర్శి చెవ్వ వెంకటేశ్వర్లు, మండల నాయకులు చిట్టె రవి కుమార్ లను సస్పెన్షన్ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వీరికి ఇప్పటినుండి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

# సర్పంచిగా గెలిచిన దివ్యాంగురాలికి ఘన సన్మానం



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 24 మేజర్ న్యూస్): నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అజీమ్ గారి ఆధ్వర్యంలో 24 డిసెంబర్ 2025 బుధవారం, జనగాం జిల్లా చిన్న పెండ్యాల గ్రామంలో ఇండిపెండెంట్గా నామినేషన్ వేసి సర్పంచ్గా గెలిచిన దివ్యాంగురాలు ఇల్లందుల తిరుపతమ్మ గారిని గ్రామపంచాయతీ కార్యాలయంలో దివ్యాంగుల ఫోరం తరపున శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అజీమ్ మాట్లాడుతూ, తిరుపతమ్మ గారి విజయం దివ్యాంగ సమాజానికి సంతోషకరమైనది అని, దివ్యాంగులు రాజకీయాల్లో ముందుకు రావాలని అన్నారు. సమాజంలో దివ్యాంగులకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే, సకలంగుల కంటే ఎక్కువ ప్రజలకు సేవ చేయగలరని గుర్తుచేశారు. ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలినీ, రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో ప్రాధాన్యత ఇవ్వాలినీ మరియు నామినేటెడ్ పోస్టులలో కూడా అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయక కార్యదర్శి బండారి మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, జనగాం జిల్లా అధ్యక్షులు పంతులు ప్రభాకర్, జిల్లా కోశాధికారి దికొండ సాయిరామ్, జిల్లా సహాయ కార్యదర్శి పోరండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

## - బసవగానీ శ్రీనివాస్ గౌడ్



లింగాలఘణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : శాంతి దూత అయిన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, మండల ప్రజలందరికీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ:యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, సహనం మరియు త్యాగ నిరతి మానవాళికి ఎల్లప్పుడూ మార్గదర్శకాలని కొనియాడారు. సమాజంలో అందరూ సోదరభావంతో, శాంతియుతంగా కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, వెలుగులు నింపాలని, దేవుని ఆశీస్సులు మండల ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ లౌకికవాదానికి కట్టుబడి ఉంటుందని, అన్ని మతాల పండుగలను గౌరవిస్తూ ప్రజలందరి సంక్షేమం కోసం క ృషి చేస్తామని ఈ సందరరేగా వారు పునరుదౌటించారు.

# జిల్లాకు నూతనంగా ల్యాబ్ టెక్నీషియన్ గా ఎంపికైన భాను చందర్



జనగామ టౌన్ డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య :సంవత్సరాలుగా ల్యాబ్ టెక్నీషియన్ గా 14 విభాగంలో పని చేస్తున్నటువంటి తాళ్ల భానుచందర్ కు అదే జనగామ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ లో రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ గా నియమితుడు కావడం జరిగింది. ఇటీవల ప్రభుత్వ నిర్వహించిన ల్యాబ్ టెక్నీషియన్ల పరీక్షలో జనగామ జిల్లాకు నూతనంగా 42 మంది ల్యాబ్ టెక్నీషియన్లుగా ఎంపిక కావడం జరిగినది జనగామ జిల్లా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో గత 18 సంవత్సరాలుగా ల్యాబ్ టెక్నీషియన్ గా 14 విభాగంలో పని చేస్తున్నటువంటి తాళ్ల భానుచందర్ కు అదే జనగామ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ లో రెగ్యులర్ ల్యాబ్ టెక్నీషియన్ గా నియమితుడు కావడం జరిగింది జనగామ జిల్లా నుండి ల్యాబ్ టెక్నీషియన్లుగా మెడికల్ కాలేజీ పీహెచ్సీలలో కాసాబు రాజేష్ బి కుమారస్వామి ఉదయ్ విశ్వనాథ్ సంపత్ వేణు వెంకట్ నీలికాంత్ వనిత ఎంపికైనారు మరి కొంతమంది ఇతర జిల్లాల నుంచి ఎంపికైన అభ్యర్థులు జనగామ జిల్లాకు ల్యాబ్ టెక్నీషియన్లుగా రానున్నారు.

# నూతన సర్పంచ్‌లు పేసాచట్టాన్ని బలోపేతం చేయాలి

## - ఆదివాసి ప్రజా సంఘాలు



కొత్తగూడ,డిసెంబర్ 24(మేజర్ న్యూస్ (సూర్య) అపేసా చట్టం మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు సమావేశం మండలకేంద్రంలో జరిగింది.ఈ సమావేశలో ఆదివాసీ ప్రజా సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకుడు మల్లెల రాము మాట్లాడుతూ...ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో గ్రామ పంచాయితీ ఎలక్షన్స్ జరగగా మహబూబాబాద్ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలలో విడతల వారీగా గ్రామ పంచాయితీ ఎన్నికలు జరిగాయి.ఇటీవల నూతన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్ గ ఎన్నికైన అభ్యర్థులు ప్రమాణ స్వీకరం చేసి బాధ్యతలను స్వీకరించిన గ్రామ పంచాయతి పాలక మండలి సభ్యులకు ఆదివాసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. 5 వ షెడ్యూల్ ఏరియా లో 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా 1996 సంవత్సరం లో పంచాయితీ రాజ్ ఎక్స్టెన్షన్ అఫ్ షెడ్యూల్ యాక్ట్-పేసాచట్టం-1996చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం ధ్వారా ఆదివాసీ గూడా లలో పేసా ఉపాధ్యక్షుడు కార్యదర్శి పేసా మొబలైజర్ ఉంటారు. గ్రామ సర్పంచ్ పేసా చైర్మన్ గా వ్యవహారిస్తారు.ఈ చట్టం ధ్వారా గిరిజనులు ఏజెన్సీ ప్రాంతంలో స్వయం నిర్ణయధికారాన్ని కలిగి ఉంటారు. భారత రాజ్యాంగం ద్వారా నియామకం అయిన సర్పంచ్ లు గ్రామ పంచాయితీ ప్రథమ పౌరుడు/పౌరురాలు గ బాధ్యత కలిగి ఉండాలి. ఓటు వేసి ఎన్నుకున్న ఆదివాసీ ప్రజలకు జవాబు దారితనంగ ఉండాలని పేసా గ్రామ సభలు నిర్వహించి గ్రామ పంచాయతీ సమస్యలు ప్రజలందరి సమక్షంలో నిర్ణయం తీసుకొని మినిట్స్ అర్థం అయ్యే విధంగా పేసా రిజిస్టర్ ను కొనసాగించాలి.నూతన సర్పంచ్ లు ఏజెన్సీ మండలాలలో పేసా చట్టాన్ని బలోపేతం చేయాలి.ఏజెన్సీ చట్టాలు అయిన 1/59,1/79,(భూ బదలాయింపు నిషేధ చట్టం) వడ్డీ వ్యాపార నిషేధ చట్టం-1960,పేసా చట్టం-1996,అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 చట్టాలు ఏజెన్సీ ప్రాంతంలో అమలులోఉంటాయి.అధికారాన్ని అడ్డుపెట్టుకొని 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలను అగౌరవ పరిచే విధంగా వ్యవహారిస్తే ఆదివాసి ప్రజా సంఘాలు ఊరుకోరని హెచ్చరించారు.పేసా చట్టం తీర్మాణం పార్లమెంట్ తో సమానంఆదివాసీ గ్రామలలో ఉండే దొర పటేళ్ళ తీర్పు సుప్రీం కోర్ట్ తీర్పు తో సమానం అని పేసా చట్టం చెపుతుంది అని ఆదివాసీ యువకులు ప్రశ్నించడం నేర్చుకోవాలి.గిరిజన గూడల సమస్యలు లు తీర్చి గ్రామాలను అభివ ృద్ధి చెందించాలని నూతన సర్పంచ్ లు తమ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఆదివాసీ ప్రజల భూ సమస్యలు,సాగు నీటి కష్టాలు, రోడ్లు, డ్రైనేజి మొదలగు సమస్యలు పరిష్కరించాలని అన్నారు.ఉమ్మడి కొత్తగూడ ఏజెన్సీ మండలాలలో గ్రామ పంచాయితీ ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్, సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ మహబూబాబాద్, ఇతర ప్రభుత్వ శాఖల యంత్రాంగనికి ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులు ధనసరి రాజేష్ కుంజ నర్సింగ రావు, కల్తీ నరేష్ పూనేం సందీప్, ఈక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడి అక్రమ పట్టా యత్నంపై అన్న ఆవేదన

## - పట్టాను నిలిపేయాలంటూ అధికారులకు విజ్ఞప్తి



భీమదేవరపల్లి, డిసెంబర్ 24 (మేజర్ న్యూస్ సూర్య): కుటుంబంలో తండ్రితో కలిసి ఉమ్మడిగా సంపాదించిన వ్యవసాయ భూమిని తమ్ముడు అక్రమంగా తన పేరుపై పట్టా చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన పార్నందుల మహేందర్ బుధవారం మీడియా ఎదుట తన గోడును వెళ్లబోసుకున్నారు. మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన పార్నందుల బిక్షపతికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబంలో ఇటీవల నెలకొన్న వివాదాల నేపథ్యంలో చిన్న కుమారుడికే అనుకూలంగా ఉమ్మడి వ్యవసాయ భూమిని పట్టా చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి చెందిన వ్యవసాయ భూమిపై తనకూ సమాన హక్కులు ఉన్నప్పటికీ, తనకు తెలియకుండా ఏకపక్షంగా పట్టా ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిసిందన్నారు. ఈ విషయమై గతంలోనే ఆర్డీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం లభించలేదని వాపోయారు. తన సమ్మతి లేకుండా భూమి పట్టా మార్పులు చేపట్టకుండా అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. న్యాయబద్ధంగా విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కళ్లెం గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ మాజీ డైరెక్టర్

## - బుషిగంపల ఆంజనేయులు



లింగాలఘణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : శాంతి దూత అయిన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, కళ్లెం గ్రామ ప్రజలకి మాజీ మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ: యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, సహనం మరియు త్యాగ నిరతి మానవాళికి ఎల్లప్పుడూ మార్గదర్శకాలని కొనియాడారు.సమాజంలో అందరూ సోదరభావంతో, శాంతియుతంగా కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, వెలుగులు నింపాలని, దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.

# కెరీర్ గైడెన్స్ పుస్తకాల పంపిణీ






కొత్తగూడ డిసెంబర్ 24 (మేజర్ న్యూస్ (సూర్య) ఇండియన్ లిటరసి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ, పదవ తరగతి విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులు ఎలాంటి విషయాలపై కెరీర్ ఎంచుకోవాలి వంటివి సంస్థ ప్రతినిధులు వివరించారు. భవిష్యత్తులో ఒక లక్ష్య సాధన తోనే ముందుకు వెళ్లాలంటే పర్ఫెక్ట్ ప్లాన్ అవసరమని గుర్తు చేశారు. అలా అయితే జీవితంలో గొప్ప గొప్ప అవకాశాలనుఅందిపుచ్చుకునే విధంగా కెరీర్,మలుచుకోవాలని ఇలా అనేక విషయాలపైన కెరియర్ గైడెన్స్ ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ మాస్టర్ ట్రైనర్ ఎం.డి కాసిం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అధ్యక్షత వహించిన మండల విద్యా శాఖా అధికారి గుమ్మడి లక్ష్మనారాయణ, ప్రధానోపాధ్యాయిని ఆదిలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఇండియా లిటరసి ప్రాజెక్ట్ తెలంగాణ స్టేట్ చాప్టర్ కోఆర్డినేటర్ రమేష్, ప్రాజెక్టు టీం లీడర్ వాసుదేవ ఆచార్య, అవగాహన కార్యక్రమం వినడం జరిగింది.విద్యార్థులు వారి యొక్క సందేహాలకు వివరణ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం విద్యార్థినిలకు సెల్ఫ్ డిస్కవరీ బుక్స్, వర్క్ బుక్స్, కెరియర్ చాప్టర్ బ్యానర్ ఆశ్రమ పాఠశాలలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు జీవిత, వెన్నెల పాల్గొన్నారు.

# దేవరుప్పుల గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## - గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్




దేవరుప్పుల డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : శాంతి దూత అయిన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల గ్రామంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, సహనం త్యాగ నిరతి మానవాళికి ఎల్లప్పుడూ మార్గదర్శకాలని కొనియాడారు. సమాజంలో అందరూ సోదరభావంతో శాంతియుతంగా కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు వెలుగులు నింపాలని దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుతున్నానని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

## - బొడ్లాడ సర్పంచ్ వెంకన్న





దంతాలపల్లి, డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బొడ్లాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో బుదవారం గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకన్న మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్రేగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధి కోసం క ృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోడపట్ల సతీష్,కార్యదర్శి వార్డు సభ్యులు కొకల ప్రవీణ్,గువ్వ రోజ,జెనిగల రాము, వివో అధ్యక్షురాలు అక్కెర రమ,రాపాక మహేశ్వరి,మహిళలు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తనే హత్య చేయించిన కిలాడి లేడి

**- మృతుని భార్య, ఆమె ప్రియుడు, వారికి సహకరించిన వ్యక్తి అరెస్ట్..**
**- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి ఎన్.తిరుపతిరావు**
**- సీఐ సత్యనారాయణ, ఎస్ఐ లు క్రాంతి కిరణ్, నరేష్, పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**



కేసముద్రం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య): హెూమ్ లోన్ మాఫీ చేయించడానికి ప్రియుడు, అక్రమ సంబంధానికి అడ్డు తొలగించుకోవడం కోసం ఓ కిలాడి లేడి మరొక వ్యక్తి సహాయంతో తన భర్తనే హత్య చేయించిన సంఘటన మహబూబా బాద్ జిల్లా ,కేసముద్రం మండలం బోడమంచ్య తండాలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.. బోడమంచ తండా కు చెందిన మృతుడు భూక్య వీరన్న భార్యకు అదే తండాకు చెందిన బోడ బాలాజీ అనే వ్యక్తికి మధ్య కొన్ని సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగుతుంది. మృతుడి కుటుంబం చాలా రోజుల నుండి ఆర్థిక సమస్యలతో బాధపడుతుండగా అతను తన వ్యవసాయ భూమిని విక్రయించి కొన్ని అప్పులు చెల్లించాడు. అయినప్పటికీ అప్పులు ఇంకా మిగిలి ఉండటంతో నిందితుడు బోడ బాలాజీ తోపాటు అతని స్థలంలో కిరాయికి ఉండే ఆర్ఎంపీ వైద్యుడు ధర్మారపు భరత్ వీరన్న కు ముత్తూట్ ఫైనాన్స్ నందు హెూమ్ లోన్ ఇప్పించారు.లోన్ తీసుకునే సమయంలో లోన్ తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మృతిచెందితే అట్టి లోన్ మాఫీ అవుతుందని చెప్పడంతో మృతుని భార్య విజయ, ఆమె ప్రియుడు బోడ బాలాజీ లు పథకం ప్రకారం వీరన్న హత్య చేసి దానిని రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు చిత్రీకరించి హెూం లోన్ మాఫీ చేయించుకునే ప్లాన్ వేసి ఆర్.ఎం.పి భరత్ సహాయం తీసుకుని, ఈనెల 22వ తేదీన రాత్రి మృతుడు భూక్య వీరన్న ను మద్యం తాగుదామని తండా బయట ఉన్న పామాయిల్ తోట వద్దకు పిలిచి ముందుగానే వేసుకున్న ప్లాన్ ప్రకారం బోడ బాలాజీ, ధర్మారపు భరత్ ఇద్దరు మృతునితో కలిసి మద్యం తాగారు. అనంతరం బోడ బాలోజి తనతో తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో వీరన్న తల వెనుక బలంగా కొట్టడంతో అతను కింద పడిపోగా,ధర్మారపు భరత్ టవల్ తో వీరన్న ముక్కు,నోరు మూసి అతడు చనిపోయాక దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించడానికి బీరువాడ గ్రామం వైపు వెళ్ళు రోడ్డు పక్కన దినేష్ అనే వ్యక్తి పొలంలో మృతదేహాన్ని మోటార్ సైకిల్ తో సహా పడవేసినట్లు డి.ఎస్.పి తిరుపతిరావు తెలిపారు. భూక్య వీరన్న హత్య కేసులో బోడమంచ తండాకు చెందిన బోడ బాలాజీ, మృతుని భార్య భూక్య విజయ,గూడూరు మండలం లోని రాజనపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు ధర్మారపు భరత్ లను అరెస్టు చేసి కోర్టులు హాజరు పరిచినట్లు డి.ఎస్.పి ఎన్. తిరుపతిరావు తెలిపారు. కాగా వీరన్న హత్య కేసును 24 గంటల్లోనే చేదించిన కేసముద్రం సీఐ వై. సత్యనారాయణ, ఎస్సై కే. క్రాంతి కిరణ్, సెకండ్ ఎస్ఐ పి.నరేష్ తోపాటు పోలీసు సిబ్బందిని మహబూబా బాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరేష్ అభినందించారు.

**బోడమంచ తండాలో ఉద్రిక్తత..**

బోడమంచ తండాలో భూక్య వీరన్న అనే వ్యక్తి హత్యకు గురవడం కలకలం రేపింది. వీరన్నను అతని భార్య విజయ, తండాకు చెందిన బాలాజీ, ఆర్ఎంపి వైద్యుడు భరత్ కలిసి హత్య చేశారని తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు తండావాసులు నిందితుల ఇండ్లపై దాడి చేశారు. కోపద్రిక్తులైన మృతుని కుటుంబ సభ్యులు ఆర్ఎంపి వైద్యుని ద్విచక్ర వాహనానికి నిప్పండించారు.దీంతో తండాలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొనడంతో విషయం తెలుసుకున్న కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, నరేష్ లు తమ పోలీసు బలగాలతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.తండాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తుండగా నిందితుల పై మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు రాళ్లతో దాడి చేసే క్రమంలో ఎస్సై తో పాటు ఓ కానిస్టేబుల్ కు సైతం గాయాలయ్యాయి. అనంతరం జిల్లా కేంద్రం నుండి ప్రత్యేక పోలీసు బలగాలను బోడమంచ తండాకు తరలించడంతో సమస్య సద్దుమనగడంతో తండావాసులు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనప్పటికీ చాకచక్యంగా నిందితులను పట్టుకొని, తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తండాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా కష్టపడిన కేసముద్రం సీ ఐ సత్యనారాయణ, ఎస్ ఐ లు కె.క్రాంతి కిరణ్,పి.నరేష్ తో పాటు పోలీస్ సిబ్బందిని మహబూబా బాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ అభినందించారు.

## లింగాలఘణపురం గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు



లింగాలఘణపురం డిసెంబర్ 24 మేజర్ న్యూస్ (సూర్య) : శాంతి దూత అయిన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని లింగాలఘణపురం లోని క్రైస్తవ సోదర సోదరీమణులకు,సర్పంచ్ ఎడ్ల లావణ్య రాజు హృదయ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, సహనం మరియు త్యాగ నిరతి మానవాళికి ఎల్లప్పుడూ మార్గదర్శకాలని కొనియాడారు.సమాజంలో అందరూ సోదరభావంతో, శాంతియుతంగా కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పవిత్ర పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, వెలుగులు నింపాలని, దేవుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడుల పట్ల విశ్వహిందూ పరిషత్ నిరసన








కేసముద్రం,డిసెంబర్ 24, మేజర్ న్యూస్ (సూర్య): బంగ్లాదేశ్‌లో దీపు చంద్ర దాస్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ప్రఖండ్ శాఖల ఆధ్వర్యంలో కేసముద్రం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రోడ్ ఓవర్ బ్రిడ్జి వరకు ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా సభ్యులు హిందువులను రక్షించండి, దీపు చంద్ర దాస్‌కు న్యాయం చేయండి అంటూ నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ జీహాదీల దిష్టి బొమ్మ దహనం చేశారు .ఈ సందర్భంగా బంగ్లాదేశ్ జీహాదీలను కఠినంగా శిక్షించాలనీ, బంగ్లాదేశ్ ప్రభుత్వం పై దౌత్యపరంగా ఒత్తిడి తెచ్చి తగు చర్యలు తీసుకుని బంగ్లాదేశ్ లో ఉన్న హిందువులను కాపాడాలని భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు కంచు సురేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, బీజేపీ సీనియర్ నాయకుడు గాంతి వెంకట్ రెడ్డి, బీజేపీ యువ మోర్చ అధ్యక్షుడు సింగంశెట్టి మధుకర్, విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు పడిధల కరుణాకర్ రావు, కార్యకర్తలు బ్రాహ్మణపల్లి హరినాథ్, పింగళి రాజేందర్, సామల వెంకటేశ్వర్లు, బొడ్డు వెంకటేశ్వర్లు, తవిడిశెట్టి కరుణాకర్,రామ్మోహన్,మంగ వెంకన్న,బి.సుగన్ సింగ్,కిరణ్ సింగ్,గొట్టం లక్ష్మణ్,వేణు,శీలం హరిచంద్ర ప్రసాద్, అవినాష్ ,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చెన్నారావుపేట డిసెంబర్ 24 మేజర్ న్యూస్ సూర్య /చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో బుధవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అండెం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంచుకోవాలని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కందిక ప్రవీణ్. పతకమూరి శైలజ. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు.తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**



మహాదేవపూర్. డిసెంబర్ 24.మేజర్ న్యూస్ సూర్య.మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం సబ్‌డివిజన్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ పనుల కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాటారం సబ్‌డివిజన్ పరిధిలో అభివృద్ధికై నర్సింగాపూర్ నుంచి పాత రేగులగూడెం వరకు రూ.2.30 కోట్లు, కాటారం నుంచి సబ్‌స్టేషన్ పల్లి (దుబ్బగూడెం వయా) రూ.3.00 కోట్లు,వల్లెంకుంట నుంచి మానేరు వరకు (మల్హర్ రావు మండలం) రూ.1.80 కోట్లు.మహాదేవ్‌పూర్ నుంచి గోదావరి వరకు (ఫకీర్‌వాడ వయా)రూ.3.00 కోట్లు.పి డబ్ల్యూ రోడ్డు నుంచి గోదావరి వరకు (పలిమెల వయా) రూ.3.24 కోట్లు.సుబ్బయ్యపల్లి నుంచి ప్రతాపగిరి వరకు ఆర్,బి రోడ్డు రూ.3.50 కోట్లు.బెగుళూర్ నుంచి గోదావరి వరకు (హనుమాన్ టెంపుల్ వయా, మహాదేవ్‌పూర్ మండలం) బిటి రోడ్డు రూ.2.50 కోట్లు. సబ్ డివిజన్లో అభివృద్ధి కోసం 19.34 కోట్ల విలువైన పనులకు నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.